దేవుడు ఉన్నాడా?
ఆయన ప్రత్యక్షమవుతాడా?

(నాస్తికుల కొరకు)

'కలైమామని' బిరుదు గ్రహీత అబ్దుల్లాహ్ అడియార్

ప్రచురణ

MASFOT
Raise Yourself To Help Mankind
NABA
MAS FOUNDATION TRUST

Telugu atheist

MAS Foundation Trust
19 Thacker Street
Purasawalkam
Chennai 600 084
88388 92393

దేవుడు (అల్లాహ్) విశ్వాన్ని సృష్టించాడు మరియు ఈ క్రింది ముఖ్యమైన మూడు సూత్రాల ప్రకారమే జీవించటానికి, (మొట్ట మొదటి మనిషి) అదమ్ ను భూమిపై స్థిరపరిచాడు.

ప్రళయం రోజు వరకు ఈ మూడు సూత్రాలకు అందరూ తప్పకుండా కట్టుబడి ఉండాలి.

చనిపోయిన తరువాత స్వర్గాన్ని పొందటానికి మీరు మరియు మీ వారసులు తప్పకుండా తెలుసుకోవాలి మరియు అనుసరించాలి. అవి ఇక్కడ ఉన్నాయి.



Monotheism



Prophethood



Life After Death

దేవుడు ఉన్నాడా?

ఆయన ప్రత్యక్షమవుతాడా?

(నాస్తికుల కొరకు)

'కలైమామని' బిరుదు గ్రహీత

అబ్దుల్లాహ్ అడియార్

ప్రచురణ

MAS FOUNDATION TRUST
19 **THACKER STREET**
PURASAWALKAM
CHENNAI 600 084
88388 92393

ముందుమాట

విషయము లోకి వెళ్లే ముందు...

అన్నింటికన్నా ముందు,

ఎవరైనా ఒకరు నాస్తికుడుగా ఎందుకు మారతాడు?

(అందరూ కాకపోయినా) చాలా మంది నాస్తికులు మేధావులు మరియు ఆలోచనాపరులు ప్రశ్నించేవారుగా కానవస్తారు. వారి విజ్ఞతను స్వాగతించవలసిన విషయమే.

బాల్యంలో సాధారణంగా ఏదైనా ప్రశ్న తలెత్తినపుడు,

- ముఖ్యంగా.

- తల్లిదండ్రులు వారిని ఆరాధించమని నేర్పించిన దేవుళ్ల గురించి,

- ఆ విగ్రహాలను దేవతలుగా తయారు చేయడం గురించి,

- దానికి సంబంధించిన కథ(లు) నేపథ్యంగా చెప్పబడిన విషయం గురించి.

- బాల్యంలో తల్లిదండ్రుల ద్వారా ఎలాంటి సమాధానాలు అయినా అంగీకరించిన మనసు, అదే ప్రశ్నను మరింత గట్టిగా, బలంగా అడిగినప్పుడు, వయసు పెరిగిన తర్వాత అదే మనసు ఆ సమాధానాన్ని తిరస్కరిస్తుంది.

అంతేకాకుండా, (దేవుళ్ళ) తిరస్కరణ పునరుద్ఘాటిస్తుంది.

- తల్లిదండ్రులు తమ పిల్లలను తమ పూర్వీకులు బోధించిన వాటిని విశ్వసించమని/అనుసరించమని బలవంతం చేసినప్పుడల్లా;

- అనేక సార్లు, అబ్బాయి లేదా అమ్మాయి వారి తల్లిదండ్రుల నుండి ప్రతి (విగ్రహ దేవుడి) కథ వెనుక ఉన్న మరింత ప్రామాణికమైన సాక్ష్యం కోసం పట్టుబట్టడం మరియు తల్లిదండ్రుల వద్ద సరియైన సమాధానాలు లేనప్పుడు ఇలా అంటారు;

- పోండి, మీరు చాలా అనవసరమైన ప్రశ్నలు వేస్తున్నారు, మీరు నోరు మూసుకోండి, లేకపోతే స్వామి (విగ్రహం దేవుడు) మీ కళ్ళు చిట్లేలా చేస్తాడు... అలా మిమ్మల్ని ఆపడానికి ఇలాంటి సమాధానాలు ఇస్తారు.

అంతే కాకుండా,

- కోరిన వివరణలకు, సంబంధిత మత గ్రంధాలలో తగిన ఆధారాలు లేకపోవడం వలన,

- ప్రాపంచిక జీవిత పరమార్థం/ప్రయోజనం తెలియక పోవడం లేదా అస్పష్టంగా ఉండటం వలన,

- సంతృప్తి చెందని ఆత్మ మరియు ఆ కారణంగానే ఒత్తిడికి గురి అవుతుంది/అలసిపోతుంది.

మొదలైనవి.

పై పరిస్థితుల కారణంగా, మేధావులు (పూర్వం మరియు ఇప్పుడు) క్రమంగా (మొదట బహిర్గతంగా కాకుండా, అంతర్గతంగా) దేవుడిని తిరస్కరించేవారుగా తయారు అవుతున్నారు. అపోహలు మరియు మూఢనమ్మకాల గురించి సమాజం మరియు వారి చుట్టూ ఉన్న ప్రజలు ఇచ్చే వివరణ ద్వారా ఆస్తికత యొక్క నిరాకరణ ధృవీకరించబడుతుంది.

ఈ విధంగా, వాస్తవమేమిటంటే, ప్రజలు (గత మరియు ప్రస్తుత) అసంఖ్యాకమైన సమాధానం లేని ప్రశ్నలు మరియు అస్పష్టమైన సమాధానాల కారణంగా నాస్తికులుగా మారుతారని పాఠకులు గ్రహించవచ్చు.

ఇప్పుడు విషయానికి వస్తే...

దేవుడు ఉన్నాడా?

అవును దేవుడు ఉన్నాడు...

ఆయన ప్రత్యక్షమవుతాడా?

లేదు, ముమ్మాటికీ జరగదు...

మరి అలాంటప్పుడు నీవు ఎలా విశ్వసిస్తావు ?

చాలా మంచి విషయం, చివరికి నీవు ఈ ప్రశ్న అడిగినావు...

నిన్ను మరియు పూర్తి విశ్వాన్ని సృష్టించిన దేవుడు ఈ ప్రశ్నలన్నింటినీ ఏదో ఒక సమయంలో నీవు ఖచ్చితంగా అడుగుతావని అర్థం చేసుకున్నాడా?

ఇదిగో ఇక్కడికి మీరు వెళ్ళండి

మీరు పొందుతారు.

- కొన్ని సంకేతాలు/రుజువులు,

- మీరు ఇప్పటివరకు కలిగి ఉన్న సమాధానం లేని ప్రశ్నలకు సమాధానాలు,

- మనం ఎందుకు జన్మించాము?

- ప్రాపంచిక జీవితం యొక్క పరమార్థం/ఉద్దేశ్యం,

- జీవితం అందరికీ ఒకేలా ఎందుకు ఉండదు మరియు అసమానతలను ఎందుకు కలిగి ఉంటుంది?

- మనం అకస్మాత్తుగా ఎందుకు చనిపోతాము?

ఇలాంటి మరిన్ని...

ప్రశ్నలకు సమాధానాలు మీరు చదవబోతున్నారు ఇవే కాకండా ఇంకా...

హలో! ఒక్క నిమిషం...

మీరు సంవత్సరాల తరబడి సేకరించిన అన్ని ప్రశ్నలకు ఒకే పుస్తకంలో సాక్ష్యాలను సమర్పించడం సాధ్యం కాదు. కొన్ని ఉదాహరణకు, మిగిలినవి

మీరు ఈ సమాధానాలు పొందిన మూల పుస్తకాన్ని చదవటం ద్వారా తెలుసుకోవచ్చు.

మీకు చూపబడే లేదా మీరు చదువబోయే కొన్ని ఆధారాలు ఇప్పుడు **ఖుర్ఆన్ నుండే ఉదహరించబడతాయి.**

ఖుర్ఆన్ ద్వారానా?

ఔను

ఖుర్ఆన్ గురించి తెలియకపోవచ్చు, లేదా **ఖుర్ఆన్** తెలిసి ఉండవచ్చు, కానీ దానిని చదవలేనందున అతడు లేదా ఆమె నాస్తికుడు అనే దశకు చేరుకున్నాడని ఖచ్చితంగా చెప్పవచ్చు.

మీ జీవితాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు, ఒకటి ఖుర్ఆన్ చదవక ముందు మరియు మరొకటి ఖుర్ఆన్ చదివిన తర్వాత మీరు ఖచ్చితంగా అనుభూతి చెందుతారు!

ఔను!

ఇప్పటి వరకు మీ జీవితంలో సమాధానం లేని ప్రశ్నలన్నింటికీ స్వచ్ఛమైన మరియు స్పష్టమైన సమాధానాలు పొందడానికి సిద్ధంగా ఉండండి.

చివరి పేజీలో మళ్ళీ కలుద్దాం.

MAS Foundation Trust.

ఖుర్‌ఆన్ గురించి...

- మనం జీవిస్తున్న ప్రపంచం ఎలా సృష్టించబడింది?

- పూర్తి విశ్వం ఎంత చక్కగా రూపొందించబడింది?

- సృష్టికర్త (దేవుడి) యొక్క లక్షణాలు ఏమిటి?

- ఈ ప్రపంచంలో మొట్ట మొదటి మనిషిని సృష్టించటానికి గల ఉద్దేశ్యం?

- ఈ ప్రపంచంలో ఈ 60-70 ఏళ్ల జీవితం ఎందుకు?

- మనిషికి మార్గనిర్దేశం చేసేందుకు దేవుడు ఒక సందేశహరుడిని ఎలా ఎంచుకుంటాడు?

- సందేశహరులందరూ రెండు సూత్రాలను ప్రజల వద్దకు తీసుకొచ్చారు.

1. సృష్టికర్తను మాత్రమే ఆరాధించండి

2. దేవుడు ఏ సందేశహరుడిని ఎన్నుకుంటాడో ఆ సందేశహరుడి ద్వారా ప్రజలు చేయవలసినవి మరియు చేయకూడనివి బోధిస్తాడు మరియు ప్రజలు వాటిని తప్పక పాటించాలి, ఇది దేవుని చట్టం.

- దేవుని ఆజ్ఞలను పాటించే వారికి స్వర్గం.

- ఎవరైతే దానిని తిరస్కరించి, ఈ లోకంలో తమ ఇష్టానుసారం జీవిస్తారో వారికొరకు నరకం ఉంది.

- దైవుడు విధించిన హద్దులను ఉల్లంఘించి, అన్యాయాలు, దౌర్జన్యాలు చేసేవారు ఈ లోకంలో శిక్షింపబడతారు (శిక్షల చరిత్రలను ఎన్నింటినో చూడవచ్చు) మరియు మరణానంతరం నరకంలో కూడా శిక్షింపబడతారు.

జీవితం హఠాత్తుగా ఇక్కడ ఎందుకు ముగుస్తుంది మరియు మరణం తరువాత అనంతమైన ప్రపంచం ఎందుకు ఉంది?

- ఖుర్ఆన్ గ్రంథము, అంతకు ముందు వచ్చిన ప్రవక్తలందరినీ మరియు గ్రంథాలన్నింటినీ నిర్ధారిస్తుంది.

- మొదటి మానవుడు ఆదమ్ మరియు ఈసా వరకు ప్రవక్తలందరి గురించి.

- ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నేటి సౌదీ అరేబియాలో సుమారు 1450 సంవత్సరాల క్రితం జన్మించారు. 40 సంవత్సరాల వయస్సులో, దేవుడు అతడిని (చిట్టచివరి) ప్రవక్తగా ఎన్నుకున్నాడు మరియు ఆయన 63 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఈ 23 సంవత్సరాల జీవితంలో, దేవుడు జిబ్రాయీల్ దైవదూత ద్వారా పవిత్ర ఖుర్ఆన్‌ను అతనికి వెల్లడించాడు. ఇదే చివరి గ్రంథం. దీని తరువాత ప్రపంచం అంతమయ్యే వరకు ఏ ఇతర గ్రంథం రాదు మరియు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తర్వాత మరే ఇతర ప్రవక్త రాడు.
- గత 1450 సంవత్సరాలుగా ఖుర్ఆన్‌లో ఎలాంటి మార్పు చేయబడలేదు, అందుకు కారణం, అది అంతిమ గ్రంథం కాబట్టి (ప్రళయం రోజు వరకు ఏ ఇతర గ్రంథం రాదు). ఖుర్ఆన్‌ను రక్షించే బాధ్యతను స్వయంగా దేవుడు తీసుకున్నాడు.

- ఈ చివరి గ్రంథం (ఖుర్ఆన్) గతం, వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క ప్రతీ సమాచారాన్ని పూర్తి స్పష్టతతో వెల్లడిస్తుంది.

ఖుర్ఆన్ నిరూపితమైన శాస్త్రానికి (సైన్సుకు) విరుద్ధంగా ఎంతమాత్రము లేదు. అందువలన, ఖుర్ఆన్ ఇప్పటికే నిరూపితమైన మరియు ఇంకా కనుగొనవలసిన శాస్త్రాన్ని (సైన్సును) కూడా కలిగి ఉన్నది.

- ఖుర్ఆన్ అవతరించిన సమయంలో అక్కడ ఆ ప్రాంతంలో (మక్కాలో) ఆరు రకాల ప్రజలు నివసించేవారు.

వరుస క్రమంగా ...

- యూదులు.

- క్రైస్తవులు.

- అగ్నిని దేవుడిగా ఆరాధించేవారు (మజూసీలు).

- అసంఖ్యాకమైన విగ్రహాలను దేవుళ్ళుగా ఆరాధించే వారు (విగ్రహారాధకులు).

- దేవుడు లేడు అనే నాస్తికులు.

- ఒకే దేవుడిని ఆరాధించే వ్యక్తులు.

వారందరికీ ఖుర్ఆన్ సూటిగా సమాధానం ఇస్తుంది, దాని సందేశాలను సరళంగా, యథార్థంగా వివరిస్తుంది మరియు స్పష్టం చేస్తుంది.

అయితే ఇప్పుడు ఏంటి?

విశాల హృదయంతో నిండు మనస్సుతో చదవండి.

మీరు వెతుకుతూ ఉన్న వివరణను మీరు ఖచ్చితంగా కనుగొంటారు.

గమనిక

ఖుర్ఆన్ వచనాలలో కనిపించే అరబీ పదాలు మరియు వాటి అర్థాలు.

- **అల్లాహ్** అనేది సృష్టికర్త అయిన ఆ ఏకైక దేవుడి పేరు అరబీలో.

- **ఈమాన్** అంటే విశ్వాసం.

- **ముల్‌మిన్** అంటే విశ్వాసి.

- **కాఫిర్లు** అంటే సృష్టికర్త అయిన దేవుణ్ణి తిరస్కరించేవారు.

- **ముస్లిం** అంటే ఒక్క దేవుడికి విధేయుడు (లోబడి ఉండేవాడు).

- **మలకుల్ మౌత్** అంటే ప్రాణాన్ని స్వాధీనం చేసుకునే దైవదూత అని అర్థం.

- **వసియ్యత్** అంటే వీలునామా పత్రం.

అల్-బఖరః 2:2-5 ఈ గ్రంథం (అల్లాహ్ గ్రంథం అన్న విషయం) లో ఎంతమాత్రం సందేహం లేదు. భయభక్తులు కలవారికి ఇది సన్మార్గం చూపుతుంది.

వారు గోప్యమైన విషయాలను విశ్వసిస్తారు, నమాజును నెలకొల్పుతారు. ఇంకా మేము ప్రసాదించిన దానిలో (సంపదలో) నుంచి ఖర్చుపెడతారు.

మేము నీ వైపుకు (అంటే ప్రవక్త వైపుకు) అవతరింపజేసిన దానినీ, నీకు పూర్వం అవతరింపజేసిన వాటినీ వారు విశ్వసి స్తారు. పరలోకం పట్ల కూడా వారు దృఢనమ్మకం కలిగిఉంటారు.

ఇలాంటి వారే తమ ప్రభువు తరపు నుంచి వచ్చిన సన్మార్గాన ఉన్నారు. సాఫల్యాన్ని పొందేవారు వీరే.

అల్-బఖరః 2:164 భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ళ (నిరంతర) మార్పిడిలో, ప్రజలకు లాభం చేకూర్చే వస్తువులను మోసుకుంటూ సముద్రాలలో నడిచే ఓడలలో, ఆకాశం నుంచి అల్లాహ్ వర్షపు నీటిని

కురిపించి మృతభూమిని బ్రతికించటంలో, ఇంకా అందులో అన్ని రకాల ప్రాణులను వ్యాపింపజేయటంలో, వీచే పవనాల దిశలు మార్చటంలో, భూమ్యాకాశాల మధ్య (దేవుని) నియమ నిబంధనలకు కట్టుబడి మసలుకుంటున్న మేఘాలలో బుద్ధిమంతులకు (దేవుని శక్తి సామర్థ్యాలకు సంబంధించిన) **ఎన్నో సూచనలున్నాయి.**

అల్-బఖరః 2:219 ప్రజలు నిన్ను మద్యపానం గురించి, జూదం గురించి ప్రశ్నిస్తున్నారు. నువ్వు వారికి చెప్పు: ''రెండింటిలోనూ చాలా పెద్ద పాపం ఉంది. ప్రజలకు దీనివల్ల కొన్ని ప్రాపంచిక లాభాలు కూడా చేకూరుతాయి. కాని వీటి ద్వారా చేకూరే లాభం కన్నా పాపం చాలా ఎక్కువ.'' ఏం ఖర్చు పెట్టాలి? అని వారు నిన్ను అడుగుతారు. 'మీ ఖర్చులు పోగా మిగిలినది' అని నువ్వు వారికి చెప్పు. మీరు యోచన చేసేటందుకు గాను **అల్లాహ్ ఈ విధంగా తన ఆదేశాలను స్పష్టంగా** వివరిస్తున్నాడు.

అల్-బఖరః 2:259 లేదా ఇండ్ల కప్పులు కూలి తలక్రిందులుగా పడివున్న పట్టణం మీదుగా పోయినవాడు; (అతనిని నీవు చూడలేదా?) ''దీని చావు తరువాత అల్లాహ్ తిరిగి దీనికి ఎలా ప్రాణం పోస్తాడు?'' అని ఆ వ్యక్తి ఆశ్చర్యపోయినప్పుడు అల్లాహ్ అతన్ని చంపి నూరేళ్ళవరకు మరణస్థితిలో ఉంచాడు. తరువాత అతన్ని లేపి, ''ఈ స్థితిలో నువ్వు ఎంతకాలం ఉన్నావు?'' అని అడిగాడు. ''మహా అయితే ఒక రోజు లేక ఒక రోజులో కొంత భాగం'' అని అతను బదులిచ్చాడు. ''లేదు. నువ్వు నూరేళ్ళు ఈ స్థితిలో పడిఉన్నావు. కాస్త నీ అన్నపానీయాల వైపు చూడు. అవి ఏ మాత్రం

చెడిపోలేదు. మరి నీ గాడిదను కూడా చూసుకో. మేము నిన్ను ప్రజల కోసం ఒక నిదర్శనంగా చేయదలిచాము. మేము (గాడిద) ఎముకలను ఏ విధంగా లేపి, వాటిపై మాంసం నింపుతామో చూడు! **ఇదంతా ప్రస్ఫుటమయి పోయాక,** ''అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడని నాకు తెలుసు'' అని అన్నాడతను.

ఆలి-ఇమ్రాన్ 3:190 నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ల రాకపోకలలో **విజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి.**

అల్-మాఇదః 5:32 ఈ కారణంగానే మేము ఇస్రాయీలు సంతతిపై ఈ ఫర్మానా విధించాము: ''ఎవరయినా ఒకరి హత్యకు ప్రతీకారంగా కాకుండా, భూమిలో కల్లోలాన్ని రేకెత్తించినందుకు కాకుండా, అకారణంగా ఎవరినయినా చంపినట్లయితే అతడు సమస్త మానవులను చంపినవాడవుతాడు. అలాగే ఎవరయినా ఒకరి ప్రాణాన్ని రక్షిస్తే అతడు సమస్త మానవుల ప్రాణాలను రక్షించిన వాడవుతాడు.'' **వారి వద్దకు మా ప్రవక్తలెందరో స్పష్టమయిన నిదర్శనాలను తీసుకువచ్చారు.** కాని ఆ తరువాత కూడా వారిలో చాలా మంది అవనిలో దుర్మార్గం, దౌర్జన్యాలకు పాల్పడేవారు ఉన్నారు.

అల్-మాఇదః 5:75 మర్యమ్ కుమారుడైన మసీహ్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కాడు. ఆయనకు మునుపు కూడా ఎంతోమంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్వర్తనురాలు. ఆ తల్లీ కొడుకులిరువురూ అన్నం తినేవారే.

చూడు, **మేము వారి ముందు ఏ విధంగా నిదర్శనాలను** విశదీకరిస్తున్నామో! అయినా వారు ఎలా తిరిగి పోతున్నారో చూడు!

అల్-మాఇదః 5:89 మీరు చేసే అర్థంలేని ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని నిలదీయడు. అయితే మీరు పటిష్టపరచిన ప్రమాణాలను గురించి ఆయన మిమ్మల్ని తప్పకుండా నిలదీస్తాడు. (అటువంటి ప్రమాణభంగానికి మీరు చెల్లించవలసిన) పరిహారం ఏమిటంటే, మీరు మీ ఇంటి వారికి పెట్టే మధ్యరకపు అన్నం పది మంది పేదలకు తినిపించాలి లేదా వారికి బట్టలుపెట్టాలి లేదా ఒక బానిసకో, బానిసరాలికో స్వేచ్ఛనొసగాలి. ఇవేవీ చేయలేనివారు మూడు రోజులపాటు ఉపవాసం పాటించాలి – మీరు ప్రమాణాలు చేసినప్పుడు (వాటిని భంగపరచినందుకు గాను ఇచ్చే) ప్రమాణాల పరిహారం ఇది. అందుకే మీరు ప్రమాణాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి. ఈ విధంగా మీరు కృతజ్ఞతాపూర్వకంగా మసలుకునేందుకుగాను అల్లాహ్ మీకోసం తన ఆదేశాలను తేటతెల్లం చేస్తున్నాడు.

అల్-మాఇదః 5:110 అప్పుడు అల్లాహ్ ఈ విధంగా అడుగుతాడు : ‘‘మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! నేను నీకూ, నీ తల్లికి ప్రసాదించిన అనుగ్రహాన్ని జ్ఞప్తికి తెచ్చుకో. అప్పుడు రూహుల్ ఖుదుస్ ద్వారా నేను నీకు సహాయం చేశాను. నీవు ఊయలలో ఉన్నప్పుడు, పెద్దవాడైన తరువాత కూడా ప్రజలతో మాట్లాడేవాడివి. అప్పుడు నేను నీకు గ్రంథాన్నీ, వివేకాన్నీ తౌరాతునూ, ఇంజీలునూ నేర్పాను. అప్పుడు నీవు నా అనుమతితో, మట్టితో

పక్షి ఆకారం లాంటి దాన్ని తయారుచేసి, అందులోకి ఊదగానే నా అనుమతితో అది (నిజంగానే) పక్షి అయిపోయేది. అలాగే నీవు నా అనుమతితో పుట్టుగుడ్డినీ, కుష్టు రోగినీ బాగుచేసేవాడివి. నా అనుమతితో మృతులను లేపి నిలబెట్టే వాడివి. నీవు స్పష్టమైన నిదర్శనాలతో ఇస్రాయీలు వంశీయుల వద్దకు వచ్చినపుడు, 'ఇది స్పష్టమైన మాయాజాలం తప్ప మరేమీ కాదు' అని వారిలోని సత్య తిరస్కారులు చెప్పారు. ఆ సమయంలో మేము వారిని నీ నుంచి ఆపాము.

అల్-మాఇదహ్ 5:114 అప్పుడు మర్యమ్ కుమారుడగు ఈసా ఇలా వేడుకున్నాడు : "ఓ అల్లాహ్! మా ప్రభూ! ఆకాశం నుంచి మాపై ఆహారంతో నిండిన పళ్లాన్ని దించు. అది మా కొరకు, అనగా మాలోని తొలివారు, తుది వారందరికీ సంతోషకరమైన విషయం (పండుగ) కావాలి. ఇంకా నీ తరపున అది ఒక సూచన కాగలగాలి. నీవు మాకు ఆహారం ప్రసాదించు. నీవు అందరికన్నా శ్రేష్ఠమైన ఆహార ప్రదాతవు."

అల్-అన్'ఆం 6:25 వారిలో కొంతమంది నీ వైపు చెవి యొగ్గి ఉంటారు. మేము వారి హృదయాలపై తెరవేసి ఉంచాము. అందువల్ల వారు దానిని అర్థం చేసుకోలేరు. వారి చెవులలో చెవుడును ఉంచాము. (ఈ కారణంగా) వారు నిదర్శనాలన్నింటినీ చూసినప్పటికీ వాటిని విశ్వసించరు. ఆఖరికి వారు నీ వద్దకు వచ్చినపుడు అనవసరంగా నీతో వాదనకు దిగుతారు. అవిశ్వాసులు "ఇవి పూర్వీకుల నుంచీ చెలామణీలో ఉన్న కట్టుకథలు తప్ప మరేమీ కావు" అని అంటారు.

అల్-అన్'ఆం 6:27 నరకం దగ్గర వారు నిలబెట్టబడినప్పుడు నీవు వారిని చూస్తే (ఎంత బావుండు!) — "అయ్యో! మేము మళ్లీ తిరిగి పంపబడితే బావుండునే! అదే గనక జరిగితే మేము మా ప్రభువు సూచనలను తిరస్కరించము. ఇంకా మేము విశ్వాసులలో చేరిపోతాము!" అని (ఆ సమయంలో) వారు పలుకుతారు.

అల్-అన్'ఆం 6:46 (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: "అల్లాహ్'యే గనక మీ వినికిడిని, మీ చూపును పూర్తిగా తీసేసుకుని, మీ హృదయాలకు ముద్రవేస్తే, అల్లాహ్ తప్ప వాటిని మీకు తిరిగి ప్రసాదించగల మరో ఆరాధ్యుడు ఎవడున్నాడు చెప్పండి?!" మేమెన్ని విధాలుగా మా సూచనలను వారికి విశదీకరిస్తున్నామో చూడు! అయినా వారు ముఖం త్రిప్పుకుంటున్నారు.

అల్-అన్'ఆం 6:99 ఇంకా — ఆకాశం నుంచి వర్షాన్ని కురిపించినవాడు ఆయనే. ఆ తరువాత దాని ద్వారా మేము అన్నిరకాల మొక్కల్ని వెలికి తీశాము. ఆపైన మేము పచ్చని కొమ్మను సృజించాము. దాని ద్వారా మేము ఒకదానిపై ఒకటి పేరుకుని ఉన్న గింజలు గల పంటల్ని పండిస్తాము. ఖర్జూర చెట్ల నుంచి, అంటే వాటి పాళి నుండి క్రిందికి వ్రేలాడే పండ్ల గెలలను, ద్రాక్ష తోటలను, జైతూనును (ఆలివ్ పండ్లను), దానిమ్మ కాయలను ఉత్పన్నం చేశాము. వాటిలో కొన్ని ఒక దానిని ఇంకొకటి పోలి ఉంటాయి. మరికొన్ని పోలి ఉండవు. ప్రతి చెట్టుకు కాసినకాయ పెరిగి పెద్దదవుతున్నప్పుడు, అది పండుతున్నప్పుడు కాస్త నిశిత దృష్టితో చూడండి! **నమ్మేవారి కోసం వీటిలో నిదర్శనాలున్నాయి.**

అల్-అలీరాఫ్ 7:73 ఇంకా మేము సమూదు జాతి వద్దకు వారి సోదరుడైన సాలిహ్ (అలైహిస్సలాం) ను పంపాము. అతడు (తన వారినుద్దేశించి), "ఓ నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మరొకరెవరూ మీకు ఆరాధ్యులు కారు. మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుంచి ఒక స్పష్టమైన నిదర్శనం వచ్చేసింది. ఇది అల్లాహ్ యొక్క ఆడ ఒంటె. ఇది మీ కోసం **ఒక సూచనగా** ఉంది. కాబట్టి దేవుని భూమిపై మేతమేస్తూ తిరగటానికి దాన్ని వదలిపెట్టండి. దురుద్దేశంతో దాన్ని తాకకండి. (ఒకవేళ మీరు గనక ఈ మాటను ఖాతరు చేయకపోతే) బాధాకరమైన శిక్ష ఒకటి మిమ్మల్ని పట్టుకుంటుంది.

అల్-అలీరాఫ్ 7:85 ఇంకా మేము మద్‌యన్ (వైపుకు) వారి సోదరుడైన షుఐబ్ (అలైహిస్సలాం)ను పంపాము. అతను (తన జాతివారినుద్దేశించి), "నా జాతి వారలారా! మీరు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. ఆయన తప్ప మీరు ఆరాధించదగిన వేరొక దైవం లేదు. మీ వద్దకు మీ ప్రభువు తరపు నుంచి స్పష్టమయిన నిదర్శనం వచ్చేసింది. కాబట్టి మీరు కొలతలు, తూనికలలో ఖచ్చితంగా (పూర్తిగా) వ్యవహరించండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. సంస్కరణ జరిగిన తరువాత భూమిలో అల్లకల్లోలాన్ని సృష్టించకండి. మీరు గనక నమ్మేవారే అయితే మీ మేలు ఇందులోనే ఉంది.

అల్-అలీరాఫ్ 7:101 ఈ బస్తీల గాథలను స్థూలంగా మేము నీకు వివరిస్తున్నాము. వాళ్ళందరి వద్దకూ వారి ప్రవక్తలు **స్పష్టమయిన**

మహిమలను (నిదర్శనాలను) తీసుకువచ్చారు. అయితే మొదట్లో ఒకసారి వారు త్రోసి పుచ్చిన దానిని తరువాత విశ్వసించేవారు కాదు. ఈ విధంగా అల్లాహ్ తిరస్కారుల హృదయాలపై ముద్ర వేసేస్తాడు.

అల్-అలీరాఫ్ 7:103 వారి తర్వాత మేము మూసా (అలైహిస్సలాం)కు **మా సూచనలిచ్చి (నిదర్శనాలనిచ్చి)** ఫిరౌను వద్దకు, అతని అధికారుల వద్దకు పంపాము. కాని వారు మా సూచనల పట్ల చాలా ఘోరంగా ప్రవర్తించారు. అయితే చూడు! ఆ కల్లోల జనకులకు ఏ గతి పట్టిందో!

అల్-అలీరాఫ్ 7:105 అల్లాహ్ పేరుతో సత్యాన్ని తప్ప మరేమాట అయినా చెప్పటం నాకేమాత్రం శోభించదు, నేను మీ దగ్గరకు మీ ప్రభువు వద్దనుంచి స్పష్టమైన సూచనను కూడా తీసుకువచ్చాను. కాబట్టి ఇస్రాయీలు వంశీయులను నాతో పంపు.''

అల్-అలీరాఫ్ 7:106 దానికి ఫిరౌను, ''ఒకవేళ నువ్వు **ఏదన్నా మహిమను (నిదర్శనాన్ని)** తెచ్చివుంటే, నీ వాదనలో నువ్వు సత్యవంతుడవే అయితే, దాన్ని ప్రదర్శించు'' అన్నాడు.

అల్-అలీరాఫ్ 7:126 ''**మా ప్రభువు సూచనలు (నిదర్శనాలు)** మా వద్దకు వచ్చినప్పుడు, వాటిని విశ్వసించటం తప్ప మాలో నీకు కనిపించిన దోషం ఏమిటీ? ఓ ప్రభూ! మాపై సహనాన్ని కురిపించు. నీకు విధేయులు (ముస్లింలు)గా ఉన్న స్థితిలోనే మరణాన్ని ఒసగు!''

అల్-అలీరాఫ్ 7:132 "నీవు మాపై మంత్ర ప్రయోగం చేయడానికి **ఎటువంటి (అద్భుత) సూచనను (నిదర్శనాన్ని)** తెచ్చినా మేము నీ మాటను నమ్ముము గాక నమ్ముము" అని వారు (మూసాకు) చెప్పేశారు.

అల్-అలీరాఫ్ 7:133 ఆ తరువాత మేము వారిపై తుఫానును, మిడతల దండును పంపాము. ధాన్యపు పురుగులను, కప్పలు మరియు రక్తాన్నీ వదిలాము. వాస్తవానికి ఇవన్నీ **స్పష్టమయిన మహిమలు (సంకేతాలు).** అయినప్పటికీ వారు అహంకారాన్ని చూపారు. అసలు విషయం ఏమిటంటే వారు అపరాధజనులు.

అల్-అలీరాఫ్ 7:136 ఆ తర్వాత మేము వారికి ప్రతీకారం చేశాము. వారిని సముద్రంలో ముంచి వేశాము. ఎందుకంటే, వారు **మా ఆయతులను (నిదర్శనాలను)** అసత్యాలని ధిక్కరించేవారు, వాటి పట్ల బొత్తిగా నిర్లక్ష్యం వహించేవారు.

అల్-అలీరాఫ్ 7:146 ఏ హక్కూ లేకుండా భూమిపై గర్వాన్ని ప్రదర్శించేవారిని నా ఆదేశాల నుంచి మరలిస్తాను. ఒకవేళ **సూచనలన్నింటినీ (నిదర్శనాలన్నింటినీ)** తిలకించినా కూడా వారు వాటిని విశ్వసించరు. సరైన మార్గం వారికి కానవస్తే వారు దానిని తమ మార్గంగా చేసుకోరు. పెడదారి కనిపిస్తే మాత్రం దాన్ని తమ మార్గంగా చేసుకుంటారు. మా ఆయతులను (సూక్తులను) ధిక్కరించి, వాటిపట్ల నిర్లక్ష్య వైఖరిని కనబరచటం వల్ల వారికీ దురవస్థ పట్టింది.

అల్-అల్‌రాఫ్ 7:147 ఇంకా మా **ఆయతులను (సూక్తులను)**, అంతిమ దినాన కలుసుకునే విషయాన్ని అసత్యాలని తిరస్కరించిన వారి కర్మలన్నీ వృథా అయిపోయాయి. ఏమీ? వారు కేవలం తమ కర్మలకు తగిన ప్రతిఫలం తప్ప మరేమైనా పొందగలరా!.''

అల్-అల్‌రాఫ్ 7:175 (ఓ ప్రవక్తా!) మేము **మా ఆయతులను (సూక్తులను)** ప్రసాదించగా, వాటినుండి తిరిగిపోయిన వాని వృత్తాంతాన్ని వారికి చదివి వినిపించు. చివరకు షైతాను అతని వెంటపడగా, అతడు మార్గభ్రష్టులలో చేరిపోయాడు.

అల్-అల్‌రాఫ్ 7:176 మేము గనక తలిస్తే ఈ ఆయతుల (సూక్తుల) వల్ల అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదించి ఉండేవారం. కాని అతనేమో ప్రపంచం వైపుకే మ్రొగ్గాడు. తన మనోవాంఛలనే అనుసరించసాగాడు. అందువల్ల అతని పరిస్థితి కుక్క పరిస్థితిలా తయారయింది. నువ్వు దాన్ని తరిమినా అది నాలుకను బయటపెట్టి రొప్పుతూ ఉంటుంది. దాన్ని దాని మానాన వదలి పెట్టినా (నాలుక తీసి) రొప్పుతూనే ఉంటుంది. **మా ఆయతులను (సూక్తులను)** అసత్యాలని త్రోసిపుచ్చిన వారి పరిస్థితి కూడా ఇలాంటిదే. కాబట్టి నువ్వు వారికి ఈ గాథలను వినిపిస్తూ ఉండు. బహుశా అలాగైనా వారు యోచన చేస్తారేమో!

అల్-అల్‌రాఫ్ 7:179 ఎంతోమంది జిన్నులను, మానవులను మేము నరకం కోసం పుట్టించాము. వారికి హృదయాలున్నాయి. కాని వాటితో వారు

ఆలోచించరు. వారికి కళ్లున్నాయి. కాని వాటితో వారు చూడరు. వారికి చెవులున్నాయి. కాని వాటితో వారు వినరు. వారు పశువుల్లాంటివారు. కాదు, వాటికన్నా ఎక్కువగానే దారి తప్పారు. పరధ్యానంలో పడిపోయిన వారంటే వీరే.

అల్-అల్‌రాఫ్ 7:203 నీవు వారి ముందు **ఏదైనా మహిమను** ప్రదర్శించకపోతే, ''నువ్వీ మహిమను ఎందుకు తేలేదు?'' అని వారంటారు. ''నా ప్రభువు తరఫునుంచి నాకు పంపబడిన ఆదేశాన్ని మాత్రమే నేను అనుసరిస్తాను. విశ్వసించేవారికి ఇందులో (దివ్య ఖుర్‌ఆన్‌లో) మీ ప్రభువు తరఫు నుంచి ఎన్నో నిదర్శనాలున్నాయి. ఇది మార్గదర్శకత్వం మరియు కారుణ్యం'' అని ఓ ప్రవక్తా! వారికి తెలియజెయ్యి.

అల్-అన్ఫాల్ 8:52 (ఫీళ్ల ధోరణి) ఫిరౌను అనుయాయుల, వారి పూర్వీకుల ధోరణిని పోలి ఉన్నది. వారు **అల్లాహ్ ఆయతులను (సూచలను)** తిరస్కరించగా, అల్లాహ్ వారి పాపాల కారణంగా వారిని పట్టుకున్నాడు. నిస్సందేహంగా అల్లాహ్ బలవంతుడు, కఠినంగా శిక్షించేవాడూను.

అత్-తౌబా 9:70 ఏమిటీ, వారికి తమ పూర్వీకులైన నూహ్ జాతివారి, ఆద్ సమూద్ జాతివారి, ఇబ్రాహీమ్ జాతివారి, మద్‌యన్ వారి, తలక్రిందులుగా చేయబడిన బస్తీలవారి సమాచారం అందలేదా? వారి వద్దకు వారి ప్రవక్తలు **స్పష్టమైన నిదర్శనాలను** తీసుకువచ్చారు. అల్లాహ్ వారికెలాంటి అన్యాయం చేయలేదు. వారు తమ స్వయానికి తామే అన్యాయం చేసుకున్నారు.

యూనుస్ 10:5 సూర్యుణ్ణి ప్రకాశమానంగానూ, చంద్రుణ్ణి కాంతిమంతంగానూ చేసినవాడు ఆయనే. మీరు సంవత్సరాల సంఖ్యను, లెక్కలను తెలుసుకోవటానికి చంద్రుని దశలను కూడా ఆయనే నిర్ధారించాడు. అల్లాహ్ వీటిని సత్యబద్ధంగా తప్ప (నిరర్థకంగా) పుట్టించలేదు. **తెలుసుకోగలవారికోసం** ఆయన **ఈ సూచనలను** విడమరచి చెబుతున్నాడు.

యూనుస్ 10:6 నిస్సందేహంగా రేయింబవళ్ళు ఒకదాని తరువాత ఒకటి రావటంలోనూ, భూమ్యాకాశాలలో అల్లాహ్ సృష్టించిన వస్తువులన్నింటిలోనూ **దైవభీతి గలవారికోసం సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).**

యూనుస్ 10:13 మేము మీకు పూర్వం ఎన్నో జాతులను – వారు అన్యాయానికి ఒడిగట్టినప్పుడు – తుదముట్టించాము. వారి వద్దకు వారి ప్రవక్తలు కూడా **స్పష్టమైన నిదర్శనాలు** తీసుకువచ్చారు. కాని వారు విశ్వసిస్తే కదా?! మేము అపరాధజనులకు ఇలాంటి శిక్షనే విధిస్తాము.

యూనుస్ 10:20 "అతని ప్రభువు తరపున అతనిపై ఏదైనా **సూచన (నిదర్శనం)** ఎందుకు అవతరించదు?" అని వారంటున్నారు. "రహస్య జ్ఞానం అల్లాహ్ వద్ద మాత్రమే ఉంది. కాబట్టి మీరూ నిరీక్షించండి, మీతోపాటు నేనూ నిరీక్షిస్తున్నాను" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

యూనుస్ 10:24 ప్రాపంచిక జీవితపు ఉపమానం మేము ఆకాశం నుంచి కురిపించిన వర్షపు నీరులాంటిది. ఆ నీటి ద్వారా మనుషులకు, పశువులకు ఆహారంగా ఉపయోగపడే భూఉత్పత్తులు దట్టంగా మొలకెత్తాయి. క్రమంగా ఆ నేల అందంగా ముస్తాబై, నవనవ లాడుతున్నప్పుడు, ఇక అది పూర్తిగా తమ స్వంతమైనట్లేనని దాని యజమానులు భావించారు. అప్పుడు అకస్మాత్తుగా రాత్రి పూటనో, పగటిపూటనో మా తరపున ఒక ఆజ్ఞ (ఆపద) దానిపై వచ్చి పడింది. అసలు నిన్న అక్కడ ఏమీ లేనట్లే మేము దానిని తుడిచి పెట్టేశాము. ఈ విధంగా మేము **చింతన చేసే వారికోసం ఆయతులను (నిదర్శనాలను)** స్పష్టంగా విడమరచి చెబుతాము.

యూనుస్ 10:67 మీరు విశ్రాంతి తీసుకునేటందుకు ఆయనే మీకోసం రాత్రిని చేశాడు. పగటిని చూడగలగటానికి అనువుగా చేశాడు. నిశ్చయంగా ఇందులో **వినేవారికోసం నిదర్శనాలున్నాయి.**

యూనుస్ 10:71 నువ్వు వారికి నూహ్ (అలైహిస్సలాం) గాథను వినిపించు. అప్పుడు అతను తన జాతివారితో, "ఓ నాజాతివారలారా! నేను మీ మధ్య ఉండటం, **దైవాజ్ఞలను ఉపదేశించటం** మీకు సహింపశక్యం కాకపోతే (పోనివ్వండి), నేను మాత్రం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. మీరు మీభాగస్వాములతో కలసి మీ వ్యూహం విషయంలో గట్టి నిర్ణయానికి రండి!. ఆ పిదప మీ వ్యూహరచన మీలో ఎలాంటి శంకకు కారణం కాకూడదు. ఆ పైన నా విషయంలో ఏం చేయాలనుకున్నారో చేయండి. నాకు గడువు ఇవ్వవలసిన అవసరం కూడా లేదు" అని అన్నాడు.

యూనుస్ 10:73 అయినా వారు అతన్ని ధిక్కరిస్తూనే ఉన్నారు. అందుచేత మేము అతన్నీ, అతనితోపాటు ఓడలో ఉన్నవారినీ కాపాడాము. వారిని వారసులుగా చేశాము. **మా ఆయతులను (సూక్తులను)** అసత్యాలని త్రోసిపుచ్చిన వారిని ముంచి వేశాము. చూడు! హెచ్చరించబడిన వారికి ఏ గతిపట్టిందో!

యూనుస్ 10:74 మరి నూహ్ (అలైహిస్సలాం) అనంతరం మేము అనేకమంది ప్రవక్తలను వారిజాతుల వద్దకు పంపాము. వారు తమ జనుల వద్దకు **స్పష్టమైన నిదర్శనాలను** తీసుకువచ్చారు. కాని వారు మొదట్లో ధిక్కరించిన విషయాన్ని మళ్లీ అంగీకరించటం అన్నది జరగనేలేదు. ఈ విధంగా మేము హద్దుమీరిపోయే వారి హృదయాలపై సీలు వేసేస్తాము.

యూనుస్ 10:75 మరి ఆ ప్రవక్తల తరువాత మేము మూసాను, హారూనును ఫిరౌను వద్దకు, అతని సర్దారుల వద్దకు **మా సూచనలను (నిదర్శనాలను)** ఇచ్చి పంపాము. కాని వారు అహంకారం ప్రదర్శించారు. వారు అపరాధ జనులు.

యూనుస్ 10:92 కాబట్టి ఈ రోజు, నీవు నీ తర్వాతి తరాలకు **(ఒక సూచనగా) గుణపాఠం** అయ్యే నిమిత్తం నీ శవాన్ని మాత్రమే రక్షిస్తాము. యదార్థమేమిటంటే జనులలో చాలామంది మా సూచనలను (నిదర్శనాలను) నిర్లక్ష్యం చేస్తారు (అని సమాధానం ఇవ్వబడింది).

యూనుస్ 10:97 ఒకవేళ వారివద్దకు **నిదర్శనాలన్నీ** చేరినా సరే-వ్యధాభరితమైన శిక్షను చూడనంతవరకూ (వారు విశ్వసించరు).

యూనుస్ 10:101 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "ఆకాశాలలో, భూమిలో ఏ వస్తువులయితే ఉన్నాయో వాటిని కాస్త (నిశిత దృష్టితో) చూడండి!" విశ్వసించని వారికి సూచనలుగానీ (నిదర్శనాలుగానీ), హెచ్చరికలుగానీ లాభదాయకం కాజాలవు.

హూద్ 11:1 అలిఫ్-లామ్-రా. ఇది ఒక గ్రంథం. దీని వాక్యాలు నిర్దుష్టమైనవిగా చేయబడ్డాయి. అవి వివేచనాపరుడు, సర్వం ఎరిగిన వాని తరపు నుండి స్పష్టంగా విశదీకరించబడ్డాయి.

హూద్ 11:53 దానికి వారు, "ఓ హూద్! నువ్వు మావద్దకు ఏ నిదర్శనాన్నీ తేలేదు. నువ్వు (నోటితో) చెప్పినంత మాత్రాన మేము మా ఆరాధ్య దైవాలను వదలి పెట్టలేము. నిన్ను మేము విశ్వసించబోవటం లేదు.

హూద్ 11:59 ఇదీ ఆద్ జాతి (వృత్తాంతం). వీరు తమ ప్రభువు **ఆయతులను (సూక్తులను) త్రోసి పుచ్చారు.** ఆయన ప్రవక్తల పట్ల అవిధేయతకు పాల్పడ్డారు. ఇంకా అహంకారి, అవిధేయీ అయిన ప్రతివ్యక్తినీ వారు అనుసరించారు.

హూద్ 11:63 "ఓ నా జాతి ప్రజలారా! మీరే చెప్పండి, నేను నా ప్రభువు తరపున **ఒక బలమైన (స్పష్టమైన) నిదర్శనాన్ని** పొంది ఉండి, ఆయన నాకు తన కారుణ్యాన్ని కూడా ప్రసాదించి ఉండగా, నేను ఆయన పట్ల

అవిధేయతను కనబరిస్తే ఆయనకు వ్యతిరేకంగా నన్ను ఆదుకోగలవాడెవడు? మీరు నాకు మరింత నష్టాన్ని కలిగించటం తప్ప ఏమీ చెయ్యలేరు.''

హూద్ 11:64 ''ఓ నా జాతి వారలారా! అల్లాహ్ **మీ కోసం ఒక సూచనగా (నిదర్శనంగా) పంపిన ఆడ ఒంటె ఇది.** మీరు ఈ ఒంటెను అల్లాహ్ భూమిపై స్వేచ్ఛగా మేస్తూ తిరిగేలా వదిలిపెట్టండి. దానికి ఎలాంటి కీడూ తలపెట్టకండి. మీరు గనక దాని జోలికి పోయారంటే తొందరగానే శిక్ష మీపై విరుచుకుపడుతుంది'' అని సాలిహ్ వారికి చెప్పాడు.

హూద్ 11:88 దానికి షుఐబు ఇలా సమాధానమిచ్చాడు : ''ఓ నా జాతిసోదరులారా! చూడండి, నేను నా ప్రభువు వద్ద నుంచి ఒక స్పష్టమైన నిదర్శనాన్ని పొంది ఉన్నాను. ఆయన నాకు తన వద్ద నుండి అత్యుత్తమమైన ఉపాధిని ప్రసాదించాడు.(అలాంటప్పుడు నేను అక్రమార్జనకు పాల్పడగలనా?) నేను మిమ్మల్ని నిషేధించిన దానికి వ్యతిరేకంగా చేయ దలచుకోలేదు. శాయశక్తులా దిద్దుబాటుచేయాలన్నదే నా ఉద్దేశం. నా ఈ సద్వర్తన అంతా దైవసహాయం పైనే ఆధారపడి ఉంది. నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయన వైపుకే మరలుతున్నాను.

హూద్ 11:96 ఇంకా – మేము మూసాకు **మా సూచనలను,** స్పష్టమైన నిదర్శనాలను ఇచ్చి పంపాము.

హూద్ 11:103 నిశ్చయంగా పరలోక శిక్షకు భయపడేవారికి ఇందులో **గుణపాఠపు సూచన** ఉంది. అది జనులంతా సమీకరించబడే రోజు. ఇంకా అది అందరూ హాజరు పరచబడే రోజు.

యూసుఫ్ 12:35 నిదర్శనాలన్నిటిని చూసిన తరువాత కూడా యూసుఫ్‌ను కొంతకాలంపాటు కారాగారంలో ఉంచటమే ఉచితమని వారు భావించారు.

యూసుఫ్ 12:105 ఆకాశాలలో, భూమిలో **ఎన్నో సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).** కాని వారు వాటిని పట్టించుకోకుండానే సాగిపోతుంటారు.

అర్-రఅద్ 13:1–4 అలిఫ్ – లామ్ – మీమ్ – రా. ఇవి ఖుర్‌ఆన్ గ్రంథ వాక్యాలు. నీ ప్రభువు తరఫునుంచి నీపై అవతరింపజేయబడేదంతా పరమ సత్యం. కాని చాలా మంది విశ్వసించరు.

స్తంభాలు లేకుండా (నే) ఆకాశాలను అంతేసి ఎత్తుకు లేపిన వాడే అల్లాహ్. దీన్ని మీరు చూస్తూనే ఉన్నారు. మరి ఆయన అర్ష్ (సింహాసనం) పై ఆసీనుడయ్యాడు. సూర్యచంద్రులను నియంత్రణలో ఉంచినది కూడా ఆయనే – ప్రతి ఒక్కటీ నిర్ధారిత సమయంలో తిరుగుతోంది. కార్యక్రమాల నిర్వహణకర్త కూడా ఆయనే. మీరు మీ ప్రభువును కలుసుకునే విషయాన్ని నమ్మగలందులకు ఆయన **తన నిదర్శనాలను స్పష్టంగా వివరిస్తున్నాడు.**

ఆయనే భూమిని విశాలంగా పరచి అందులో పర్వతాలను, నదీనదాలను సృష్టించాడు. ఇంకా అందులో అన్నిరకాల పండ్లను రెండేసి జతలుగా సృష్టించాడు. ఆయనే పగటిపై రాత్రిని కప్పేస్తాడు. నిశ్చయంగా చింతన చేసేవారి కోసం **ఇందులో పలు నిదర్శనాలున్నాయి.**

భూమిలో అనేక (రకాల) నేలలు ఒక దానికొకటి ఆనుకుని ఉన్నాయి. (అందులో) ద్రాక్ష తోటలూ ఉన్నాయి, పంటపొలాలూ ఉన్నాయి. ఖర్జూరపు చెట్లూ ఉన్నాయి. వాటిలో కొన్ని శాఖలుగా చీలి ఉండగా, మరికొన్ని వేరే రకంగా ఉన్నాయి. వాటన్నింటికీ ఒకే నీరు సరఫరా అవుతోంది. అయినప్పటికీ మేము ఆ పండ్లలో ఒకదానికి మరోదానిపై శ్రేష్ఠతను ప్రసాదిస్తున్నాము. నిశ్చయంగా విజ్ఞులకు ఇందులో ఎన్నో సూచనలున్నాయి.

అర్-రఅద్ 13:7 "అతనిపై అతని ప్రభువు తరపున **ఏదైనా నిదర్శనం** (మహిమ) ఎందుకు అవతరించలేదు?" అని అవిశ్వాసులు అంటున్నారు. (ఓ ప్రవక్తా!) వాస్తవానికి నువ్వు వారిని హెచ్చరించేవాడివి మాత్రమే. ప్రతి జాతికీ మార్గదర్శకుడంటూ ఒకడున్నాడు.

అర్-రఅద్ 13:27 "అతనిపై (ముహమ్మద్‌పై) అతని ప్రభువు తరపు నుంచి **ఏదైనా మహిమ (నిదర్శనం)** ఎందుకు అవతరించదు?" అని అవిశ్వాసులు అంటున్నారు. "అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు, తన వైపుకు మరలేవారికి ఆయన సన్మార్గం చూపుతాడు" అని వారికి చెప్పు.

అర్-రఅద్ 13:38 నీకు పూర్వం కూడా మేము చాలా మంది ప్రవక్తలను పంపి ఉన్నాము. మేము వారిని భార్యాబిడ్డలు కలవారుగానే చేశాము. అల్లాహ్ అనుజ్ఞ లేకుండా **ఏ నిదర్శనాన్నయినా** తీసుకురావటమనేది ఏ ప్రవక్త వల్ల కూడా కాని పని. ప్రతి నిర్ధారిత వాగ్దానం లిఖితమై ఉంది.

ఇబ్రాహీమ్ 14:5 మేము మూసాకు మా సూచనలిచ్చి పంపుతూ, "నువ్వు నీ జాతి వారిని అంధకారాల నుంచి – వెలికి తీసి – వెలుగులోకి తీసుకురా. అల్లాహ్ యొక్క మహోపకారాలను వారికి జ్ఞాపకం చేయి" అని చెప్పిన సందర్భాన్ని (గుర్తుకు తెచ్చుకోండి). నిశ్చయంగా ఇందులో సహనమూర్తులు, కృతజ్ఞతా మనస్కులైన **ప్రతి ఒక్కరికీ సూచనలు ఉన్నాయి.**

ఇబ్రాహీమ్ 14:9 ఏమిటీ, మీకు పూర్వం గతించిన వారి సమాచారాలు మీకు చేరలేదా? నూహ్ జాతి, ఆద్, సమూదు జాతి, ఇంకా వాటి తరువాత వచ్చిన వారి సంగతులు, వారి గురించి అల్లాహ్‌కు తప్ప ఇంకెవరికీ తెలియదు. వారి వద్దకు వారి ప్రవక్తలు **స్పష్టమైన నిదర్శనాలు** తీసుకుని వచ్చారు. కాని వాళ్ళు తమ చేతులను తమ నోటిలో పెట్టుకున్నారు. "మీకు ఏ విషయం ఇచ్చి పంపటం జరిగిందో దాన్ని మేము తిరస్కరిస్తున్నాము. ఏ విషయం వైపుకు మీరు మమ్మల్ని పిలుస్తున్నారో దానిపై మాకు తీవ్రమైన సందేహం ఉంది" అని అన్నారు.

అల్-హిజ్ర్ 15:74 చివరికి మేము ఆ నగరాన్ని తలక్రిందులుగా చేసివేశాము మరియు వారిపై కాల్చిన మట్టి గులకరాళ్ళ వర్షాన్ని కురిపించాము.

అల్-హిజ్ర్ 15:75 నిస్సందేహంగా యోచన చేసేవారి కొరకు ఇందులో ఎన్నో **సూచనలున్నాయి.**

అల్-హిజ్ర్ 15:76 ఈ పట్టణం (జనులు) వచ్చేపోయే రహదారిపైనే ఉంది.

అల్-హిజ్ర్ 15:77 విశ్వసించిన వారి కోసం ఇందులో గొప్ప సూచన (నిదర్శనం) ఉంది.

అల్-హిజ్ర్ 15:80 హిజ్ర్ వారు కూడా ప్రవక్తలను ధిక్కరించారు.

అల్-హిజ్ర్ 15:81 (మరి చూడబోతే) మేము వారికి **మా సూచనలను (నిదర్శనాలను)** కూడా ఒసగాము. అయినప్పటికీ వారు వాటి పట్ల విముఖతే చూపుతూ వచ్చారు.

అల్-హిజ్ర్ 15:82 వారు నిర్భయంగా పర్వతాలను తొలచి ఇండ్లు నిర్మించేవారు.

అల్-హిజ్ర్ 15:83 ఆఖరికి వారిపై కూడా తెల తెలవారుతుండగా ఒక కేక విరుచుకుపడింది.

అల్-హిజ్ర్ 15:84 అంతే! వారి సంపాదన వారికి ఏమాత్రం పనికిరాకుండా పోయింది.

అల్-హిజ్ర్ 15:85 మేము ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్యనున్న సమస్త వస్తువులనూ **సత్యబద్ధంగానే** సృష్టించాము. ప్రళయ ఘడియ రావటం తథ్యం. కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు ఉండాగా (వారిని) మన్నిస్తూ ఉండు.

అల్-హిజ్ర్ 15:86 నిశ్చయంగా నీ ప్రభువే (సర్వాన్నీ) సృష్టించినవాడు, (సర్వమూ) తెలిసినవాడు.

అన్-నహ్ల్ 16:5 ఆయనే పశువులను సృష్టించాడు. వాటిలో మీ కొరకు వేడినిచ్చే దుస్తులు, ఇతరత్రా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మరికొన్ని (పశువులు) మీకు ఆహారంగా కూడా ఉపయోగపడతాయి.

అన్-నహ్ల్ 16:11 దాంతోనే (ఆ నీటితోనే) ఆయన మీ కోసం పాలాలను పండిస్తాడు. జైతూను (ఆలివ్), ఖర్జూరం, ద్రాక్ష మరియు అన్ని రకాల పండ్లను పండిస్తాడు. **నిశ్చయంగా చింతన చేసేవారి కోసం ఇందులో గొప్ప నిదర్శనం ఉంది.**

అన్-నహ్ల్ 16:12 ఆయనే మీ కోసం రేయింబవళ్ళనూ, సూర్యచంద్రులను నియంత్రణలో పెట్టాడు. నక్షత్రాలు కూడా ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. **బుద్ధిమంతుల కోసం ఇందులో ఎన్నో నిదర్శనాలున్నాయి.**

అన్-నహ్ల్ 16:13 ఇంకా రంగురంగుల వస్తువులెన్నింటినో ఆయన మీకోసం భూమిలో సృష్టించాడు. **నిస్సందేహంగా గుణపాఠం గ్రహించే వారికోసం ఇందులో చాలా పెద్ద సూచన ఉంది.**

అన్-నహ్ల్ 16:44 (మేము వారిని) **స్పష్టమైన నిదర్శనాలతోనూ,** గ్రంథాలతోనూ (పంపి ఉన్నాము. అలాగే) ప్రజల వద్దకు పంపబడిన దానిని నువ్వు వారికి స్పష్టంగా విడమరచి చెప్పేందుకు, తద్వారా వారు యోచన చేసేందుకుగాను మేము నీపై ఈ జ్ఞాపిక (గ్రంథము)ను అవతరింపజేశాము.

అన్-నహ్ల్ 16:65 అల్లాహ్ ఆకాశం నుంచి నీళ్ళను కురిపించి, దాని ద్వారా – భూమి చచ్చిపోయిన తరువాత దానిని తిరిగి బ్రతికిస్తున్నాడు. **వినేవారి కోసం నిశ్చయంగా ఇందులో నిదర్శనం ఉంది.**

అన్-నహ్ల్ 16:66 మీ కోసం **పశువులలో కూడా ఒక గుణపాఠం ఉంది.** వాటి కడుపులలో ఉన్న పేడకు – రక్తానికి మధ్యలో నుంచి స్వచ్ఛమైన పాలు మీకు త్రాగిస్తున్నాము. త్రాగేవారికి అది కమ్మగా ఉంటుంది.

అన్-నహ్ల్ 16:67 ఇంకా ఖర్జూరం, ద్రాక్షపండ్ల నుంచి మీరు మత్తుపానీయాన్ని తయారు చేస్తారు. (వాటి నుంచి) మంచి ఆహారాన్ని కూడా గ్రహిస్తున్నారు. **విజ్ఞత గలవారి కోసం ఇందులోనూ గొప్ప సూచన (నిదర్శనం) ఉంది.**

అన్-నహ్ల్ 16:69 "అన్ని రకాల పండ్లను తిను. నీ ప్రభువు సులభతరం చేసిన మార్గాలలో విహరిస్తూ ఉండు." వాటి కడుపులలో నుంచి పానకం

ఒకటి వెలువడుతుంది. దాని రంగులు వేర్వేరుగా ఉంటాయి. అందులో ప్రజలకు స్వస్థత ఉంది. **ఆలోచించేవారి కోసం ఇందులో (గొప్ప) సూచన ఉంది.**

అన్-నహ్ల్ 16:79 శూన్యాకాశంలో ఆజ్ఞాబద్ధులై ఉన్న పక్షులను వారు చూడలేదా? అల్లాహ్ తప్ప వాటిని ఆ స్థితిలో నిలిపి ఉంచేవారెవరూ లేరు. **నిశ్చయంగా విశ్వసించేవారి కోసం ఇందులో గొప్ప సూచనలున్నాయి.**

అల్-ఇస్రా (బనీ ఇస్రాయీల్) 17:1 తన దాసుణ్ణి రాత్రికి రాత్రే మస్జిదె హరామ్ నుండి మస్జిదె అక్సా వరకు తీసుకుపోయిన అల్లాహ్ పరిశుద్ధుడు. దాని పరిసరాలను మేము శుభవంతం చేశాము. ఎందుకంటే; **మేమతనికి మా (శక్తిసామర్థ్యాలకు సంబంధించిన) కొన్ని సూచనలను (నిదర్శనాలను) చూపదలిచాము.** నిశ్చయంగా అల్లాహ్ మాత్రమే బాగా వినేవాడు, చూసేవాడు.

అల్-ఇస్రా (బనీ ఇస్రాయీల్) 17:12 మేము **రేయింబవళ్ళను (మాశక్తి) నిదర్శనాలుగా** చేశాము. రాత్రి సూచనను మేము కాంతిహీనంగానూ, పగటి సూచనను కాంతిమంతంగానూ చేశాము – మీరు మీ ప్రభువు) అనుగ్రహాన్ని అన్వేషించగలగటానికి! సంవత్సరాల సంఖ్యను, లెక్కను తెలుసు కోగలగటానికి!! మేము ప్రతి విషయాన్ని బాగా విడమరచి చెప్పాము.

అల్-ఇస్రా (బనీ ఇస్రాయీల్) 17:59 పూర్వీకులు సూచనలను (మహిమలను) తిరస్కరించినందు వల్లనే మేము సూచనలను పంపటం

ఆపేశాము. మేము సమూదు వారికి స్పష్టమైన నిదర్శనంగా ఆడ ఒంటెను ఇచ్చాము. కాని వారు దానిపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. **మేము (యదార్థానికి) ప్రజలను భయపెట్టడానికి మాత్రమే నిదర్శనాలను పంపిస్తాము.**

అల్-ఇస్రా (బనీ ఇస్రాయీల్) 17:70 మేము ఆదం సంతతికి గౌరవం ఏొసగాము. వారికి నేలపైనా, నీటిలోనూ నడిచే వాహనాలను ఇచ్చాము. ఇంకా పరిశుద్ధమైన వస్తువులను వారికి ఆహారంగా ప్రసాదించాము. **మేము సృష్టించిన ఎన్నో సృష్టితాలపై** వారికి ఆధిక్యతను ఇచ్చాము.

అల్-ఇస్రా (బనీ ఇస్రాయీల్) 17:101 మేము మూసాకు **స్పష్టమైన తొమ్మిది మహిమలను (నిదర్శనాలను)** ఇచ్చాము. (కావాలంటే) నువ్వు స్వయంగా ఇస్రాయీల్ వంశీయులను అడుగు. అతను వారి వద్దకు వచ్చినప్పుడు, ''మూసా! నువ్వు చేతబడి చేయబడ్డావేమోనని నా అనుమానం'' అన్నాడు ఫిరౌను.

అల్-కహఫ్ 18:9 ఏమిటీ, గుహవారిని, శిలాఫలకం వారిని నువ్వు మా శక్తి సూచనలలో **మహా విచిత్రమైన సూచనగా** తలపోస్తున్నావా?

అల్-కహఫ్ 18:15 ''ఆయన్ని వదలి ఇతరులను ఆరాధ్య దైవాలుగా చేసుకున్న మన జాతి వారు వారి దైవత్వానికి సంబంధించిన **స్పష్టమైన ప్రమాణాన్ని** ఎందుకు తీసుకురావటం లేదు? అల్లాహ్‌కు అబద్ధాన్ని అంట గట్టేవాడికన్నా ఎక్కువ దుర్మార్గుడెవడుంటాడు?

అల్-కహఫ్ 18:17 సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు వారి గుహకు కుడిప్రక్కకు ఒరిగిపోవటాన్ని, అస్తమించే సమయంలో వారికి ఎడమ ప్రక్కకు జరిగిపోవటాన్ని నువ్వు చూస్తావు. వారేమో ఆ గుహలోని విశాలమైన స్థలంలో ఉన్నారు. **ఇది అల్లాహ్ సూచనల్లోనిది.** అల్లాహ్ సన్మార్గం చూపినవాడు మాత్రమే సన్మార్గాన ఉంటాడు. మరి ఆయన పెడత్రోవ పట్టించిన వానిని ఆదుకుని మార్గదర్శకత్వం వహించే వాడెవడినీ నీవు పొందలేవు.

అల్-కహఫ్ 18:56 మేము ప్రవక్తలను శుభవార్తలను అందజేయటానికి, హెచ్చరికలు చేయటానికి మాత్రమే పంపిస్తాము. అవిశ్వాసులు అసత్యం ఆధారంగా వాదులాడతారు. దాని ద్వారా సత్యాన్ని ఖండించటానికి (ప్రయత్నిస్తారు.) వారు నా ఆయతులను, వారికి చేస్తున్న హెచ్చరికలను ఆషామాషీగా తీసుకున్నారు.

మర్యమ్ 19:10 ''నా ప్రభూ! (మరయితే) నా కొరకు **ఏదన్నా సూచనను** నిర్ణయించు'' అని అతను విన్నవించుకోగా,'' నువ్వు కులాసాగా ఉన్నప్పటికీ మూడు రాత్రుల వరకూ ప్రజలతో మాట్లాడలేవు. ఇదే నీ కొరకు ఆనవాలు'' అని సెలవీయబడింది.

మర్యమ్ 19:21 ''జరిగేది మాత్రం ఇదే. 'అది నాకు చాలా సులువు. మేము అతన్ని **జనుల కోసం ఒక సూచనగా,** మా ప్రత్యేక కృపగా చేయదలిచాము.

ఇదొక నిర్ధారిత విషయం' అని నీ ప్రభువు సెలవిచ్చాడు'' అని అతను వివరించాడు.

తాహా 20:22 నీ చేతిని చంకలో నొక్కి పెట్టు. అది ఎలాంటి లోపం లేకుండా తెల్లగా (ధగ ధగా) మెరిసిపోతూ వస్తుంది. **ఇది రెండవ మహిమ (నిదర్శనం).**

తాహా 20:23 ''నీకు మా **గొప్ప సూచనలను** చూపటానికే ఇదంతా చేస్తున్నాము.''

తాహా 20:42 ''ఇప్పుడు నువ్వూ, నీ సోదరుడూ **నా సూచనలను** తీసుకుని వెళ్లండి. (జాగ్రత్త!) నా ధ్యానం పట్ల బద్దకం చూపకూడదు సుమా!

తాహా 20:47 ''మీరు అతని దగ్గరకు వెళ్ళి ఇలా అనండి: 'మేము నీ ప్రభువు తరపున పంపబడిన సందేశహరులము. నువ్వు ఇస్రాయీలు సంతతి వారిని మా వెంట పంపించు. వారిని పీడించకు. **మేము నీ ప్రభువు తరపున నీవద్దకు సూచనను (నిదర్శనాన్ని) తెచ్చాము.** సన్మార్గాన్ని అనుసరించిన వానికి మాత్రమే శాంతి ఉంది.

తాహా 20:53–54 ఆయనే మీ కొరకు భూమిని పాన్పుగా చేశాడు. అందులో మీరు నడిచేందుకు మార్గాలను సుగమం చేశాడు. ఆకాశం నుంచి

వర్షపు నీటిని కూడా కురిపించాడు. మరి ఆ వర్షపు నీటి ద్వారా రకరకాల పంటలను (పచ్చికలను) మేమే పండిస్తున్నాము.

వాటిని మీరూ తినండి, మీ పశువులను కూడా మేపండి. నిశ్చయంగా **బుద్ధిమంతులకోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).**

తాహా 20:56 మేము వాడికి (ఫిరౌనుకు) **మా నిదర్శనాలన్నింటినీ** చూపాము. అయినాసరే వాడు ఖండించాడు, త్రోసిపుచ్చాడు.

తాహా 20:72 వారు (మాంత్రికులు) ఈ విధంగా సమాధానమిచ్చారు: "మా వద్దకు వచ్చేసిన **స్పష్టమైన నిదర్శనాలపై**, మమ్మల్ని సృష్టించిన వానిపైనీకు ప్రాధాన్యతనివ్వటమా?! అసంభవం. ఇప్పుడు నువ్వేం చేస్తావో చేసుకో. నువ్వేం నిర్ణయం చేసినా అది ప్రాపంచిక జీవితం వరకే.

తాహా 20:128 వీరికి పూర్వం ఎన్నో సమూహాలను మేము తుదముట్టించాము. వారి నివాస స్థలాలలో (ప్రస్తుతం) వీళ్లు తిరుగుతున్నారు. ఈ విషయం కూడా వారికి సన్మార్గం చూపటం లేదా? నిశ్చయంగా ఇందులో **వివేచన గల వారి కొరకు ఎన్నో సూచనలున్నాయి.**

తాహా 20:133 "ఈయనగారు తన ప్రభువు తరపు నుంచి **మా దగ్గరకు ఏదన్నా నిదర్శనాన్ని ఎందుకు తీసుకురాడు?**" అని వారు అంటున్నారు. ఏమిటీ, పూర్వ గ్రంథాల స్పష్టమైన నిదర్శనం వారి వద్దకు చేరలేదా?

అల్-అంబియా 21:24 ఏమిటీ, వారు అల్లాహ్‌ను కాకుండా ఇతర దేవుళ్ళను కూడా కల్పించుకున్నారా? ఒకవేళ వారలాచేస్తే, "మీరు మీ ప్రమాణాన్ని సమర్పించండి. ఇది నా సహచరుల గ్రంథం. నా పూర్వీకుల నిదర్శనం" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. అసలు విషయం ఏమిటంటే వారిలో చాలామందికి యదార్థం తెలియదు. అందుకే వారు విముఖులై ఉన్నారు.

అల్-అంబియా 21:32 మరి ఆకాశాన్ని సురక్షితమైన కప్పుగా చేసినది కూడా మేమే. కాని ప్రజలు దాని సూచనలపై (పనితనంపై, సృష్టి ప్రక్రియపై) బొత్తిగా ధ్యాస కనబరచరు.

అల్-అంబియా 21:37 మానవుడు మహా తొందరపాటు స్వభావిగా పుట్టించబడ్డాడు. మీకు **నా నిదర్శనాలను** ఇప్పుడే చూపిస్తాను-కనుక నన్ను తొందర పెట్టకండి.

అల్-అబియా 21:77 మా ఆయతులను (సూక్తులను) ధిక్కరిస్తూ వచ్చిన జాతికి వ్యతిరేకంగా మేము అతనికి సహాయం చేశాము. నిశ్చయంగా ఆ జాతి వారు పాపాత్ములు. అందుకే మేము వారందరినీ ముంచివేశాము.

అల్-అంబియా 21:91 ఇక తన శీలాన్ని కాపాడుకున్న ఆ శీలవతి (మర్యమ్) గురించి (జ్ఞాపకం చేసుకోండి); ఆమె (చొక్కా చేతి) యందు మేము మా ఆత్మ (జిబ్రీల్) ద్వారా ఊదాము. స్వయంగా ఆమెనూ, ఆమె కుమారుణ్ణీ లోకవాసుల కోసం **నిదర్శనంగా** చేశాము.

అల్-హజ్జ్ 22:71 వారు అల్లాహ్‌ను వదలి ఆయన **ఏ ప్రమాణాన్నీ అవతరింపజెయ్యనటువంటి వాటిని** పూజిస్తున్నారు. పోనీ వారికైనా తత్సంబంధిత జ్ఞానం ఏదైనా ఉందా అంటే అదీ లేదు. దుర్మార్గులను ఆదుకునే వాడెవడూ లేడు.

అల్-ముల్‌మినూన్ 23:21 మీకు పశువుల్లో కూడా **పెద్ద గుణపాఠం** ఉంది. వాటి కడుపులలో నుంచి మేము మీకు ఒక పదార్థాన్ని (పాలను) త్రాపుతున్నాము. ఇంకా, వాటిలో మీకు ఇతరత్రా ప్రయోజనాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆ పశువుల్లో కొన్నింటిని మీరు తింటున్నారు కూడాను.

అల్-ముల్‌మినూన్ 23:27-30 అప్పుడు మేమతనికి ఈ సందేశం పంపాము: "మా కళ్ల ఎదుటే, మేము పంపే సందేశాన్ని (వహీని) అనుసరించి ఒక ఓడను నిర్మించు. మా ఆజ్ఞ వచ్చి, నేలలో నీటి ఊటలు పెల్లుబికినపుడు అన్ని రకాలకు చెందిన ఒక్కొక్క జతను (ఒక ఆడ, ఒక మగ చొప్పున) అందులోకి ఎక్కించుకో. నీ ఇంటి వారిని కూడా తీసుకో. అయితే వారిలో ఎవరి గురించి ముందుగానే మా మాట ఖరారయిందో వారిని

వెంట బెట్టుకోకు. జాగ్రత్త! అన్యాయానికి ఒడిగట్టినవారి గురించి నాతో మాట్లాడవద్దు. వారంతా ముంపుకు గురయ్యేవారే.

మరి నువ్వూ, నీ వెంటవచ్చిన వారూ ఓడలో పయన మయ్యాక, ''దుర్మార్గుల బారి నుంచి మమ్మల్ని రక్షించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు'' అని పలుకు.

ఇంకా ఈ విధంగా వేడుకో: ''నా ప్రభూ! నన్ను శుభప్రదమైన చోట దించు. నీవు ఎంతో సురక్షితంగా (క్షేమంగా) దించేవాడవు.''

నిశ్చయంగా ఇందులో గొప్ప సూచనలున్నాయి. మేము తప్పక పరీక్షిస్తాము.

అల్-ముల్‌మినూన్ 23:45 ఆ తరువాత మేము మూసాకు, అతని సోదరుడు హారూనుకు **మా సూచనలను (నిదర్శనాలను)**, స్పష్టమైన ప్రమాణాన్ని ఇచ్చి పంపాము.

అల్-ముల్‌మినూన్ 23:50 మేము మర్యమ్ కుమారుణ్ణి, అతని తల్లిని **ఒక సూచనగా (నిదర్శనంగా)** చేశాము. వారిద్దరికీ ఎత్తయిన ప్రదేశంలో ఆశ్రయం కల్పించాము. అది ప్రశాంతమైన స్థలం, నీటి కాలువగల ప్రదేశం.

అల్-ఫుర్ఖాన్ 25:36 ''మీరిద్దరూ, **మా ఆయతులను (సూక్తులను)** ధిక్కరిస్తున్న జనుల వద్దకు వెళ్ళండి'' అని మేము వారికి ఆదేశించాము. ఆ తరువాత మేము వారిని (తిరస్కారులను) పూర్తిగా తుదముట్టించాము.

అల్-ఫుర్ఖాన్ 25:37 నూహ్ జాతి వారు కూడా తమ ప్రవక్తలను ధిక్కరించినపుడు మేము వారిని ముంచివేశాము. ప్రజల కొరకు వారిని

గుణపాఠ సూచనగా చేశాము. మేము దుర్మార్గుల కోసం వ్యధాభరితమైన శిక్షను సిద్ధంచేసి ఉంచాము.

అల్-ఫుర్ఖాన్ 25:53 రెండు సముద్రాలను – పరస్పరం – కలిపి ఉంచినవాడు ఆయనే. వాటిలో ఒకటి తియ్యనిది, రుచికరమైనది. మరొకటి ఉప్పగా, చేదుగా ఉంది. **ఆయన ఆ రెండింటి మధ్య ఒక అడ్డుతెరను - అవి కలిసి పోకుండా - అవరోధంగా ఏర్పరచాడు.**

అష్-షుఅరా 26:4 మేము గనక తలచుకుంటే ఆకాశం నుంచి ఒక (గొప్ప) నిదర్శనాన్ని అవతరింపజేసి, దాని ముందు వారి మెడలు వంగిపోయేలా చేయగలం.

అష్-షుఅరా 26:8 నిస్సందేహంగా అందులో ఓ సూచన ఉంది. అయినప్పటికీ వారిలో చాలా మంది విశ్వసించరు.

అష్-షుఅరా 26:15 (అల్లాహ్) ఇలా సెలవిచ్చాడు: "ఎట్టి పరిస్థితిలోనూ అలా జరగదు. మీరిద్దరూ నా నిదర్శనాలను తీసుకుని వెళ్ళండి. మేము స్వయంగా మీ వెంట ఉండి అంతా వింటూ ఉంటాము.

అష్-షుఅరా 26:26-30 "ఆయన మీకూ ప్రభువే, మీ పూర్వీకులైన మీ తాతముత్తాతలకు కూడా ప్రభువే" అన్నాడు మూసా.

''(ప్రజలారా!) మీ వద్దకు పంపబడిన ఈ మీ ప్రవక్త ముమ్మాటికీ పిచ్చివాడే'' అని ఫిరౌన్ అన్నాడు.

''మీరు గనక గ్రహించగలిగితే, ప్రాక్పశ్చిమాలకు, వాటి మధ్య నున్న సమస్తానికీ ఆయనే ప్రభువు'' అని మూసా చెప్పుకుపోతున్నాడు.

''(ఇదిగో జాగ్రత్తగా విను!) నువ్వు నన్ను గాక వేరెవరినయినా ఆరాధ్య దైవంగా చేసుకున్నావంటే నేను నిన్ను కారాగారంలో పడవేస్తాను'' అని ఫిరౌను హెచ్చరించాడు.

''ఏమిటీ? నేను స్పష్టమైన ఒక విషయాన్ని (సత్యాన్ని) నీ వద్దకు తెచ్చినప్పటికీ (నువ్వు దారికి రావా?)'' అని మూసా పలికాడు.

అష్-షుఅరా 26:60-67 సూర్యోదయమవగానే వారు (ఫిరౌనీయులు) ఇస్రాయీల్ జాతిని వెంబడించసాగారు.

ఇరు పక్షాలవారు ఒండొకరిని చూడగానే, ''ఇక మనం పట్టుబడిపోయినట్లే'' అని మూసా సహచరులు (ఆందోళనతో) పలికారు.

''అలా ఎంతమాత్రం జరగదు. నిశ్చయంగా నా ప్రభువు నాకు తోడుగా ఉన్నాడు. ఆయన నాకు తప్పకుండా దారి చూపుతాడు'' అని మూసా అన్నాడు.

"నీ చేతి కర్రతో సముద్రాన్ని కొట్టు" అని మేము మూసాకు వహీ పంపాము. అంతే! అప్పటికప్పుడే సముద్రం చీలిపోయింది. ప్రతి చీలిక భాగం పెద్ద పర్వతంలా అయిపోయింది.

మేము ఆ స్థలానికి దగ్గరగా రెండో సమూహాన్ని చేర్చాము.

మూసాను, అతని వెంటవున్న సహచరులందరినీ కాపాడాము. మరి మిగతా వారందరినీ ముంచి వేశాము.

నిశ్చయంగా ఇందులో గొప్ప సూచన ఉంది. (అయినప్పటికీ) వారిలో అత్యధికులు విశ్వసించేవారు కారు.

అష్-షుఅరా 26:91-103 నరకం మార్గభ్రష్టుల ముందు ప్రత్యక్ష పరచబడుతుంది.

"అల్లాహ్‌ను వదలి మీరు ఎవరెవరినయితే పూజించే వారో వారేరి?

వారు మీకేదన్నా సాయం చేస్తున్నారా? పోనీ, వారు తమకు తామైనా సహాయం చేసుకోగలుగుతున్నారా?" అని వారితో అనటం జరుగుతుంది.

మరి వారూ, మార్గభ్రష్టులైన వారందరూ నరకంలో బోర్లా పడవేయబడతారు.

ఇబ్లీసు సైనికులంతా కూడా (నరకం లోనికే నెట్టబడతారు).

వారు పరస్పరం గొడవపడుతూ ఇలా అంటారు –

"అల్లాహ్ సాక్షి! మేము స్పష్టమైన అపమార్గానికి పాల్పడ్డాము,

మిమ్మల్ని సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు సమానులుగా భావించినపుడు.

''మమ్మల్ని పెడదారి పట్టించింది ఈ పాపాత్ములే (వేరెవరూ కాదు.)

''కనుక ఇప్పుడు మా కోసం సిఫారసు చేసేవారెవరూ లేకుండా పోయారు.

''(మా బాధను అర్థం చేసుకునే) ఆప్తమిత్రుడు కూడా లేకుండా పోయాడు.

''ఒకవేళ మమ్మల్నే గనక మరోసారి తిరిగి పంపటం జరిగితే (నిజమైన) విశ్వాసులమవుతాము!''

నిశ్చయంగా ఈ వృత్తాంతంలో గొప్ప గుణపాఠ సూచన ఉంది. అయితే వారిలో అనేకులు విశ్వసించేవారు కారు.

అష్-షుఅరా 26:124-139 అప్పుడు వారి సోదరుడైన హూద్, (వారినుద్దేశించి) ఇలా అన్నాడు : ''మీరు బొత్తిగా భయపడరా?

''నేను మీ వద్దకు పంపబడిన నమ్మకస్థుణ్ణి అయిన ప్రవక్తను.

''కనుక అల్లాహ్‌కు భయపడండి. నా విధానాన్ని అనుసరించండి.

''ఈ పనికిగాను నేను మీనుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత సర్వలోకాల ప్రభువుపై ఉంది.

''ఏమిటీ, మీరు ఎత్తయిన ప్రతి స్థలంలోనూ ఏమీ ప్రయోజనం లేని ఒక స్మారక కట్టడాన్ని నిర్మిస్తారా?

“మీరు ఇక్కడే శాశ్వతంగా ఉంటామన్నట్లు అపురూపమైన (పటిష్టమైన) భవనాలను నిర్మిస్తున్నారే!

“మీరు ఎప్పుడు, ఎవరిని పట్టుకున్నా చాలా దౌర్జన్య పూరితంగా పంజా విసురుతున్నారే!?

“కనుక, మీరు అల్లాహ్‌కు భయపడండి. నా విధానాన్ని అనుసరించండి.

“మీకు తెలిసివున్న సమస్త (మంచి) వస్తువులను మీకు ఒసగి, మిమ్మల్ని ఆదుకున్న వానికి భయపడండి.

“ఆయన మీకు పశువుల ద్వారా, సంతానం ద్వారా తోడ్పడ్డాడు.

“తోటల ద్వారా, చెలమల ద్వారా (సహాయపడ్డాడు).

“నేను మీ విషయంలో ఒక మహా దినపు శిక్ష గురించి భయపడుతున్నాను.”

వారిలా అన్నారు : “నువ్వు మాకు బోధించినా, బోధించే వారిలో ఒకడవు కాకపోయినా మాకు ఒకటే.

“ఇది పూర్వీకుల పాత అలవాటు తప్ప మరేమీ కాదు.

“ఎట్టి పరిస్థితిలోనూ మేము శిక్షించబడము.”

ఆద్ (జాతి) వారు అతనిని (హూదును) ధిక్కరించిన కారణంగా మేము వారిని అంతమొందించాము. నిశ్చయంగా ఇందులో సూచన ఉంది. కాని వారిలో అనేకులు విశ్వాసులు కాలేదు.

అష్-షుఅరా 26:141-153 సమూదు (జాతి) వారు కూడా దైవసందేశహరులను ధిక్కరించారు.

అప్పుడు వారి సోదరుడైన సాలెహ్ వారినుద్దేశించి ఇలా అన్నాడు: "ఏమిటీ? మీరు (అల్లాహ్‌కు) భయపడరా?

"నేను మీ వైపునకు పంపబడిన విశ్వసనీయుడనైన ప్రవక్తను.

"అందుకే మీరు అల్లాహ్‌కు భయపడండి. నా విధానాన్ని అనుసరించండి.

"ఈ పనికిగాను నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత సర్వలోక ప్రభువుపై ఉంది.

"ఏమిటీ, ఇక్కడున్న ఈ వస్తువుల మధ్య మీరు ప్రశాంతంగా (ఉండగలిగేలా) వదలివేయబడతారా?

"అంటే – ఈ తోటలలో, ఈ చెలమలలో...

"ఈ పొలాల్లో, సుతిమెత్తని, కోమలమైన పండ్ల గెలలు గల ఈ ఖర్జూర తోటలలో (కలకాలం ఉంటామని అనుకుంటున్నారా?)

"మీరు పర్వతాలను చెక్కి ఆడంబరమైన ఇండ్లను తయారు చేస్తున్నారు.

''కనుక, మీరు అల్లాహ్‌కు భయపడండి. నాకు విధేయత చూపండి.

''హద్దుమీరి పోయేవారికి విధేయత చూపటం మానండి-

''వారు భువిలో కల్లోలాన్ని రేకెత్తిస్తున్నారు. ఎలాంటి సంస్కరణా కార్యాలు చేయరు.''

దానికి వారు ఇచ్చిన జవాబు ఇది : ''నువ్వు చేతబడికి గురయిన వానిలా ఉన్నావు.

అష్-షుఅరా 26:154-158 ''నువ్వూ మాలాంటి ఒక మామూలు మనిషివే. ఒకవేళ నువ్వు నిజంగా సత్యవంతుడవే అయితే ఏదైనా నిదర్శనాన్ని తీసుకురా.''

అతను ఇలా అన్నాడు : ''ఇదిగో ఆడ ఒంటె! నీరు త్రాగటానికి ఒక వంతు దీనిది. ఒక నిర్ధారిత దినం మీది.

''(జాగ్రత్త!) దీన్ని దురుద్దేశంతో తాకకండి. (ఒకవేళ మీరు అలా చేశారంటే) పర్యవసానంగా ఒక మహాదినపు విపత్తు మిమ్మల్ని చుట్టుముట్టుతుంది.''

అయినాసరే వాళ్లు దాని కాలి గిట్టెలను నరికేశారు. ఆ తరువాత వారు బాధపడసాగారు.

అంతే! శిక్ష వారిని కబళించింది. నిశ్చయంగా ఇందులో గుణపాఠ సూచన ఉంది. కాని వారిలో చాలామంది విశ్వసించలేదు.

అష్-షుఅరా 26:160 లూత్ జాతివారు (కూడా) ప్రవక్తలను ధిక్కరించారు.

అష్-షుఅరా 26:165-174 "మీరు లోకంలో(ని) పురుషుల వద్దకు పోతున్నారేమిటీ?

"అల్లాహ్ మీ కొరకు జతగా సృష్టించిన మీ భార్యలను విడిచిపెడుతున్నారే! మీరు బొత్తిగా హద్దుమీరిపోయే జనంలా ఉన్నారు."

దానికి వారు "ఓ లూత్! నువ్వు (నీ ధోరణిని) మానుకోకపోతే, ఇక్కణ్ణుంచి వెళ్ళగొట్టబడతావు (జాగ్రత్త!)" అని చెప్పారు.

"మీ చేష్టలను నేను తీవ్రంగా అసహ్యించుకుంటున్నాను" అన్నాడు లూత్.

(తరువాత అతను ఇలా ప్రార్థించాడు): "ప్రభూ! వీళ్లు చేసే నీతిమాలిన పని (దుష్ఫలితం) నుంచి నన్నూ, నా ఇంటివారినీ కాపాడు."

అందువల్ల మేము అతన్నీ, అతని సంబంధీకులందరినీ రక్షించాము.

ఒక ముసలావిడను తప్ప! – ఆమె (మాత్రం) వెనుక ఉండిపోయేవారిలో చేరిపోయింది.

మరి మేము మిగిలిన వారందరినీ నాశనం చేశాము.

మేము వారిపై ఒక ప్రత్యేకమైన (రాళ్ల) వర్షం కురిపించాము. హెచ్చరించబడిన వారిపై కురిసిన ఆ వర్షం చాలా చెడ్డది.

ఈ వృత్తాంతం కూడా ఆసాంతం గుణపాఠంతో కూడుకున్నది. కాని వారిలో అధికులు విశ్వాసులు కారు.

అష్-షుఅరా 26:187-190 "ఒకవేళ నువ్వు సత్యవంతులలో ఒకడివైతే ఆకాశం నుంచి ఏదైనా తునకను మాపై పడవెయ్యి."

"మీరు చేసేదంతా నా ప్రభువుకు బాగా తెలుసు" అని అతను (షుఐబ్) చెప్పాడు.

మొత్తానికి వారు అతన్ని ధిక్కరించిన కారణంగా (కారు మబ్బుతో కూడిన) ఛాయావృత దినపు విపత్తు వారిని కబళించింది. నిజంగానే అది మహాదినపు శిక్ష!

నిశ్చయంగా ఇందులో గొప్ప నిదర్శనం ఉంది. మరైతే వారిలో చాలా మంది విశ్వాసులు కారు.

అష్-షుఅరా 26:197 ఈ సంగతి (ఖుర్ఆన్ వాస్తవికత) ఇస్రాయీలు సంతతికి చెందిన విద్వాంసులకు సయితం తెలిసి ఉండటం వారికొక నిదర్శనం కాదా?

అష్-షుఅరా 27:86 వారు విశ్రాంతి తీసుకునేందుకుగాను మేము రాత్రిని చేశాము. ఇంకా పగటిని (చూడగలగటానికి) ప్రకాశవంతంగా చేశాము. దీనిని వారు గమనించటం లేదా? నిశ్చయంగా విశ్వసించే వారికోసం ఇందులో నిదర్శనాలున్నాయి.

అష్-షుఅరా 29:16-24 మరి ఇబ్రాహీం (అలైహిస్సలాం) కూడా తన జాతి వారినుద్దేశించి ఇలా అన్నాడు : "అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయనకు భయపడుతూ ఉండండి. మీరు గనక గ్రహించగలిగితే ఇదే మీ కొరకు మేలైనది.

"మీరు అల్లాహ్‌ను వదలి ఈ విగ్రహాలను పూజిస్తున్నారే! మీ అంతట మీరు అసత్యాలను అల్లుతున్నారు. వినండి! అల్లాహ్‌ను కాదని మీరు వేటినయితే పూజిస్తున్నారో, మీకు ఉపాధిని సమకూర్చే అధికారం వాటికి లేదు. కాబట్టి జీవనోపాధి కోసం మీరు అల్లాహ్ నుండియే అర్థించండి. ఆయన్ని మాత్రమే ఆరాధించండి, ఆయనకే కృతజ్ఞతలు చెల్లించండి. ఎట్టకేలకు మీరు ఆయన వద్దకే మరలించబడతారు.

"ఒకవేళ మీరు ధిక్కరించే పక్షంలో మీకు పూర్వం గతించిన సమాజాలు కూడా ధిక్కరించాయి (అన్న సంగతిని మరువకండి). విషయాన్ని స్పష్టంగా అందజేయటం వరకే ప్రవక్త బాధ్యత."

అల్లాహ్ ఏ విధంగా సృష్టిని మొదలెడుతున్నాడో వారు చూడటం లేదా? మరి ఆయనే దాన్ని పునరావృతం చేస్తాడు. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా తేలిక.

వారికి చెప్పు : "భువిలో సంచరించండి. అల్లాహ్ ఏ విధంగా సృష్టిని మొదలెట్టాడో కాస్త చూడండి! మరి అల్లాహ్‌యే మలిసారి పునరుజ్జీవనం కూడా ప్రసాదిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నింటిపై అధికారం గలవాడు."

తాను కోరిన వారిని ఆయన శిక్షిస్తాడు, తాను కోరినవారిని కనికరిస్తాడు. అందరూ ఆయన వైపునకే మరలించబడతారు.

మీరు భూమిలోగానీ, ఆకాశంలోగానీ అల్లాహ్‌ను అశక్తుణ్ణి చేయలేరు సుమా! అల్లాహ్ తప్ప మీకు మరో సంరక్షకుడు గానీ, సహాయకుడుగానీ లేడు.

ఎవరయితే అల్లాహ్ ఆయతులను (సూక్తులను), ఆయనను కలవటాన్ని త్రోసిపుచ్చుతారో వారే నా కారుణ్యం పట్ల ఆశ వదులుకున్న వారు. వారికోసం బాధాకరమైన శిక్ష ఉంది.

మరి అతని (ఇబ్రాహీము) జాతివారు, ''ఇతన్ని చంపేయండి లేదా ఇతన్ని కాల్చేయండి'' అని అన్నారు. అంతకుమించి వారి దగ్గర ఏ సమాధానమూ లేకపోయింది. ఎట్టకేలకు అల్లాహ్ అతన్ని అగ్ని నుంచి కాపాడాడు. విశ్వసించే **జనుల కోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి.**

అర్-రూమ్ 30:21-23 మరి ఆయన సూచనలలోనే ఒకటేమంటే; ఆయన మీ కోసం స్వయంగా మీలో నుంచే భార్యలను సృజించాడు – మీరు వారి వద్ద ప్రశాంతత పొందటానికి! ఆయన మీ మధ్య ప్రేమనూ, దయాభావాన్నీ పొందుపరచాడు. నిశ్చయంగా ఆలోచించే వారి కోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి.

భూమ్యాకాశాల సృష్టి, మీ భాషల్లో, రంగుల్లో ఉన్న వైవిధ్యం కూడా ఆయన (శక్తి) సూచనలలోనివే. జ్ఞాన సంపన్నుల కోసం ఇందులో పలు సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).

(ఇంకా) ఆయన (శక్తి) సూచనలలో రాత్రివేళ, పగటిపూట మీరు నిద్రపోవటం, మీరు ఆయన కృపను (జీవనోపాధిని) అన్వేషించటం కూడా ఉన్నాయి. (జాగ్రత్తగా) **వినేవారికి ఇందులో అనేక సూచనలున్నాయి.**

అర్-రూమ్ 30:24 ఇంకా ఆయన సూచనలలో (ఇంకొకటి) ఏమిటంటే; ఆయన మిమ్మల్ని భయపెట్టటానికి, ఆశపెట్టటానికి మెరుపును చూపిస్తున్నాడు. ఆకాశం నుంచి వర్షం కురిపిస్తున్నాడు. మరి దాని ద్వారా మృతభూమికి జీవం పోస్తున్నాడు. **ఇందులో కూడా బుద్ధిజీవుల కోసం ఎన్నో నిదర్శనాలున్నాయి.**

అర్-రూమ్ 30:37 "ఏమిటీ, అల్లాహ్ తాను కోరిన వారికి విస్తృతంగా జీవనోపాధిని ఇచ్చి, తాను కోరిన వారికి కుదించి ఇవ్వటాన్ని వారు చూడలేదా? **నిశ్చయంగా ఇందులో కూడా విశ్వసించేవారికి సూచనలు ఉన్నాయి.**"

లుఖ్మాన్ 31:14 "మరి మేము మానవునికి అతని తల్లిదండ్రుల విషయంలో గట్టిగా తాకీదు చేశాము - అతని తల్లి అతన్ని ప్రయాసపై ప్రయాసకు ఓర్చుకుంటూ తన గర్భంలో మోసింది. **మరి అతని పాలను విడిపించటానికి రెండు సంవత్సరాలు పట్టింది.** (కనుక ఓ మానవుడా!) నువ్వు నాకూ, నీ

తల్లిదండ్రులకూ కృతజ్ఞుడవై ఉండు. (ఎట్టకేలకు మీరంతా) మరలి రావలసింది నా వద్దకే.''

లుఖ్మాన్ 31:31 "అల్లాహ్ అనుగ్రహంతో ఓడలు సముద్రంలో నడవటాన్ని నువ్వు గమనించటం లేదా? ఆయన తన సూచనలను మీకు చూపించటానికి (ఇదంతా చేస్తున్నాడు). **నిశ్చయంగా ఇందులో సహనం వహించే, కృతజ్ఞతా భావం కలిగి ఉండే ప్రతి ఒక్కరికీ ఎన్నో సూచనలున్నాయి.''**

అస్-సజ్-దహ్ 32:6-11 "ఆయనే గోప్యంగా, బహిర్గతంగా ఉన్న వాటిని ఎరిగినవాడు - అపార శక్తిసంపన్నుడు, అనంత కరుణామయుడు.

ఆయన ఏ వస్తువును చేసినా చాలా చక్కగా చేశాడు. మానవ సృష్టిని మట్టితో మొదలుపెట్టాడు.''

ఆ తరువాత అతని సంతతిని అత్యంత అల్పమైన నీటి సారం (వీర్యం)తో కొనసాగించాడు.

ఆ తరువాత తగు రీతిలో దానిని మలచి, అందులో తన వద్ద నుండి ఆత్మను ఊదాడు. మరి ఆయనే మీ చెవులను, కళ్లను, హృదయాలను చేశాడు. (ఈ ఉపకారాలకు కూడా) మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది చాలా తక్కువే.

''ఏమిటీ, మేము మట్టిలో కలసి, మాయమయిపోయిన తరువాత కూడా మళ్లీ సరికొత్తగా సృష్టించబడతామా?'' అని అంటారు. అసలు విషయం ఏమిటంటే వారు తమ ప్రభువును కలుసుకోవటాన్ని త్రోసిపుచ్చుతున్నారు.

(ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : ''మీపై నియమించబడివున్న మృత్యుదూత మీ ప్రాణాలను వశపరచుకుంటాడు. ఆ తరువాత మీరంతా మీ ప్రభువు వైపునకు మరలించబడతారు.''

సబా 34:19 "కాని వారు, ''మా ప్రభూ! మా ప్రయాణ మజిలీల దూరాలను పెంచు'' అని అన్నారు. వారు తమకు తామే అన్యాయం చేసుకున్నందువల్ల మేము వారిని (పూర్వ) గాథలుగా మార్చి వేశాము. వారిని పూర్తిగా చిందరవందర చేసి వేశాము. **నిశ్చయంగా సహనం వహించి కృతజ్ఞతలర్పించే ప్రతి ఒక్కరికీ ఇందులో (ఈ వృత్తాంతంలో) ఎన్నో సూచనలున్నాయి."**

యాసీన్ 36:33-44

మరి వారి కోసం మృతభూమి కూడా **ఒక సూచనే.** దాన్ని మేము బ్రతికించాము. దాన్నుంచి ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేశాము. దాన్నుంచి వారు భుజిస్తున్నారు.

ఇంకా మేము అందులో ఖర్జూరం, ద్రాక్షతోటలను (ఉత్పన్నం) చేశాము. వాటిలో ఊటలను ప్రవహింపజేశాము.

దాని ఫలాలను (ప్రజలు) తినేందుకు! వారి చేతులైతే దాన్ని నిర్మించలేదు. మరలాంటప్పుడు వారు కృతజ్ఞులుగా ఎందుకు వ్యవహరించరు?

భూమి నుండి ఉత్పన్నం అయిన వస్తువులలోనైనా, మరి స్వయంగా వారిలోనే (మనుషులలోనే) అయినా, వారికి తెలియని వాటిలోనైనా – వాటన్నింటి జతలను సృష్టించినవాడు పరమ పవిత్రుడు.

వారి కొరకు రాత్రి కూడా ఒక సూచనే (నిదర్శనమే). దాన్నుంచి మేము పగటిని లాగివేస్తాము. దాంతో వారు చీకటిలో ఉండిపోతారు.

సూర్యుడు తన కోసం నిర్ధారించబడిన కక్ష్యలోనే పయనిస్తున్నాడు. ఇది సర్వాధిక్యుడు, సర్వజ్ఞుడు అయిన అల్లాహ్ నిర్ధారించిన విధానం.

మరి చంద్రుని మజిలీలను కూడా మేము నిర్ధారించాము. తుదకు అది (వాడిపోయిన ఖర్జూరపు) పాత మండలా తయారవుతుంది.

చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుని తరంకాదు. పగటిని మించిపోవటం రాత్రి వల్ల కాదు. అవన్నీ (తమ తమ నిర్ధారిత) కక్ష్యల్లో తేలియాడుతున్నాయి.

మరి మేము వారి సంతతిని నిండు నౌకలో ఎక్కించటం కూడా **వారి కొరకు ఒక సూచనే.**

ఇంకా వారి కోసం దాని (నౌక) లాంటివే మరికొన్ని వస్తువులను కూడా సృష్టించాము. వాటిపై వారు ప్రయాణం చేస్తున్నారు.

మరి మేము గనక తలచుకుంటే వాటిని ముంచివేయగలం. అప్పుడు వారి ఫిర్యాదును వినేవారుగానీ, వారిని రక్షించేవారు గానీ ఎవరూ ఉండరు.

కాని మేము మా తరపున దయదలచి, ఓ నిర్ణీత కాలం వరకు వారికి లబ్ధిని చేకూరుస్తున్నాము.

యాసీన్ 36:71-73 "మేము మా స్వహస్తాలతో చేసిన వాటిలో వారికొరకు చతుష్పాదాలు (కూడా) సృజించబడి ఉండటాన్ని వారు గమనించటం లేదా? మరి (చూస్తే) వాటికి వారు యజమానులుగా ఉన్నారు."

మరి మేము ఆ పశువులను వారికి లోబడి ఉండేటట్లు చేశాము. వాటిలో కొన్నేమో వారి వాహనాలుగా ఉన్నాయి. మరికొన్నింటి మాంసాన్ని వారు భుజిస్తున్నారు.

ఇంకా వాటి ద్వారా వారికి మరెన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయి. త్రాగే (పాల) పదార్థాలు లభ్యమవుతున్నాయి. అయినా వారు కృతజ్ఞులుగా మసలుకోరా?

యాసీన్ 36:77-83 "మేము మనిషిని పుట్టించింది (ఎంతో అల్పమైన) వీర్యపు బిందువుతోనన్న సంగతిని (కూడా) అతను గమనించటం లేదా? మరి ఉన్నట్టుండి అతను – బహిరంగంగానే – తగవులమారిగా తయారయ్యాడు."

వాడు మమ్మల్ని (ఇతరులతో) పోల్చాడు. కాని (మరోవైపు) తన అసలు పుట్టుకనే మరచిపోయాడు. ''కుళ్ళి కృశించిపోయిన ఎముకలను ఎవడు బ్రతికిస్తాడు?'' అని వాడు సవాలు విసురుతున్నాడు.

(వారికి) సమాధానం ఇవ్వు : ''వాటిని తొలిసారి సృష్టించిన వాడే (మలిసారి కూడా) బ్రతికిస్తాడు. ఆయన అన్ని రకాల సృష్టి ప్రక్రియను గురించి క్షుణ్ణంగా తెలిసినవాడు.''

ఆయనే మీ కోసం పచ్చని చెట్టు నుంచి అగ్నిని సృష్టించాడు. మరి మీరిప్పుడు దాంతో నిప్పును రాజేస్తున్నారు.

భూమ్యాకాశాలనే పుట్టించినవాడు వీరిలాంటివారిని (తిరిగి) పుట్టించలేడా? ఎందుకు పుట్టించలేడు? ఆయనే అన్నీ తెలిసిన సృష్టికర్త.

ఆయన ఎప్పుడైనా, ఏదైనా వస్తువును చేయ సంకల్పించుకుని 'అయిపో' అని ఆదేశించగానే అది అయిపోతుంది.

కనుక – ఎవరి చేతుల్లోనయితే సమస్త వస్తువుల సర్వాధికారముందో ఆ అల్లాహ్ పరమ పవిత్రుడు. మీరంతా ఆయన వద్దకే మరలిపోవలసి ఉంది సుమా!

అస్-సాఫ్ఫాత్ 37:39-61 "మీరు చేసుకున్న (పాపిష్టి) పనుల ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతుంది.''

అయితే అల్లాహ్ ఎన్నుకున్న దాసులు మాత్రం (ఆ శిక్ష నుంచి సురక్షితంగా ఉంటారు).

నిర్ధారిత ఆహారం వారికి ప్రత్యేకం.

(అందులో రకరకాల) పండ్లు, ఫలాలు ఉంటాయి. వారు అపూర్వంగా సత్కరించబడతారు —

అనుగ్రహభరితమైన స్వర్గవనాలలో!

ఆసనాలపై ఎదురెదురుగా (ఆసీనులై) ఉంటారు.

ప్రవహించే చెలమల నుండి మధుపాత్రలు వారి ముందు పదే పదే సమర్పించబడుతూ ఉంటాయి.

అదెంతో స్వచ్ఛంగా, సేవించేవారికి కమ్మగా ఉంటుంది.

దానివల్ల (తల) నొప్పి రాదు, మతి చలించటం జరగదు.

వారి దగ్గర చూపులు క్రిందికి వాలి ఉండే పెద్ద పెద్ద కన్నులు గల మగువలు ఉంటారు.

వారు చాలా జాగ్రత్తగా భద్రపరచబడిన గ్రుడ్డుల మాదిరిగా (కోమలంగా, స్వచ్ఛంగా) ఉంటారు.

మరి వారు (స్వర్గవాసులు) ఒండొకరి వైపుకు తిరిగి ప్రశ్నలు వేసుకుంటారు.

వారిలో ఒకతను ఇలా అంటాడు: ''నాకొక స్నేహితుడుండేవాడు.

''అతను నాతో, 'ఏమిటీ? (ప్రళయ దినం వస్తుందని) ధృవీకరించే వారిలో నువ్వూ చేరిపోయావా?' అని అనేవాడు.

''ఏమిటి, మనం మరణించి, మట్టిలో కలిసి, ఎముకలుగా మారిపోయిన మీదట మాకు ప్రతిఫలం ఇవ్వబడుతుందా?'' (అని అనేవాడు).

''ఏం? మీరతన్ని తొంగిచూస్తారా?'' అంటాడు.

తొంగిచూడగానే అతను నరకం మధ్యలో (కాలుతూ) కనిపిస్తాడు.

అతను (స్వర్గవాసి) ఇలా అంటాడు : ''అల్లాహ్ సాక్షి! నువ్వు నన్ను కూడా నాశనం చేసి ఉండేవాడివే.

''నా ప్రభువు అనుగ్రహమే గనక లేకుండా ఉంటే నేను కూడా (నేరస్తులుగా నరకానికి) పట్టి తేబడిన వారిలో ఉండేవాణ్ణి.

ఆ మొదటి చావే తప్ప మనకిక చావులేదు (అన్నది నిజమేనా?)

మనకిక శిక్ష కూడా పడదట కదా! (ఇదీ నిజమేనా? అని స్వర్గవాసి తన తోటి సావాసులతో అంటాడు).''

నిస్సందేహంగా ఇదే గొప్ప సాఫల్యం.

ఇటువంటి దాని (సాఫల్యం) కోసం పని చేసేవారు పని చేయాలి.

అజ్-జుమర్ 39:42 "అల్లాహ్‌యే ఆత్మలను వాటి మరణ సమయంలో స్వాధీనం చేసుకుంటాడు. మరణం రాని వారి ఆత్మలను కూడా వాటి నిద్రావస్థలో ఆయన వశపరచుకుంటున్నాడు. మరి మరణ ఉత్తర్వు ఖరారైన వారి ఆత్మలను ఆపుకుంటున్నాడు. ఇతర ఆత్మలను ఒక నిర్ణీత గడువు వరకు వదలిపెడుతున్నాడు. **చింతన చేసే వారి కోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి.**"

అజ్-జుమర్ 39:52 "ఏమిటి, అల్లాహ్ తాను కోరిన వారి ఉపాధిని విస్తృతపరుస్తాడనీ, పరిమితం కూడా చేయగలడని వారికి తెలియదా? **విశ్వసించే జనుల కోసం ఇందులో (గొప్ప) సూచనలున్నాయి.**"

ఘాఫిర్ (అల్-ముఅ్ మిన్) 40:80 "వాటిలో మీ కొరకు మరెన్నో ప్రయోజనాలున్నాయి. మీరు వాటిపై ఎక్కి, మీ ఆంతర్యాల్లో ఉన్న అక్కరలను సాధించటానికి (అవి ఉపయోగపడుతున్నాయి) – మీరు వాటిపైన, ఓడలపైన తరలించబడుతున్నారు.''

అష్-షూరా 42:33 "ఆయన గనక తలచుకుంటే గాలిని స్థంభింపజేయగలడు. అప్పుడు ఆ ఓడలు సముద్రంపైనే నిలిచిపోతాయి. నిశ్చయంగా ఇందులో సహనం వహించే, **కృతజ్ఞులై ఉండే ప్రతి ఒక్కరి కొరకు సూచనలున్నాయి.**"

అష్-షూరా 42:49-50 "భూమ్యాకాశాల సామ్రాజ్యం అల్లాహ్‌దే. (ఆయన) తాను కోరినది సృష్టిస్తాడు. **తాను కోరినవారికి ఆడపిల్లల్ని ఇస్తాడు, తాను కోరిన వారికి మగపిల్లల్ని ఇస్తాడు.**"

లేదా **వారికి మగపిల్లలను, ఆడపిల్లలను కలిపి ఇస్తాడు.** మరి తాను కోరిన వారిని సంతాన హీనులుగా చేసేస్తాడు. ఆయన మహోజ్ఞాని, సంపూర్ణ అధికారం కలవాడు.

అల్-జాసియహ్ 45:3 "నిశ్చయంగా ఆకాశాలలో, భూమిలో **విశ్వసించిన వారి కోసం ఎన్నో సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).**"

అల్-జాసియహ్ 45:13 "ఇంకా భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నింటినీ ఆయన – తన తరపున – మీ సేవలో ఉండేటట్లుగా చేశాడు. **నిశ్చయంగా యోచన చేసేవారికి ఇందులో ఎన్నో సూచనలున్నాయి (నిదర్శనాలున్నాయి).**"

అల్-అహ్-ఖాఫ్ 46:15 "మేము మనిషికి, తన తల్లిదండ్రుల యెడల ఉత్తమరీతిలో వ్యవహరించవలసినదిగా తాకీదు చేశాము. **అతని తల్లి బాధను భరిస్తూ గర్భంలో అతన్ని మోసింది. బాధను భరిస్తూనే అతన్ని ప్రసవించింది. అతన్ని గర్భంలో మోయటానికి, అతని పాలు విడిపించటానికి ముప్ఫై మాసాల కాలం పట్టింది.**" తుదకు అతను పూర్తి పరిపక్వతకు, అంటే నలభై ఏళ్లప్రాయానికి చేరుకున్నప్పుడు ఇలా విన్నవించుకున్నాడు : "నా ప్రభూ! నీవు నాపై, నా తల్లిదండ్రులపై

కురిపించిన అనుగ్రహ భాగ్యాలకుగాను కృతజ్ఞతలు తెలుపుకునే, నీ ప్రసన్నతను చూరగొనే విధంగా సత్కార్యాలు చేసే సద్బుద్ధిని నాకు ప్రసాదించు. ఇంకా నా సంతానాన్ని కూడా సజ్జనులుగా తీర్చిదిద్దు. నేను నీ వైపునకే మరలుతున్నాను. నేను నీ విధేయులలో ఒకణ్ణి.''

ముహమ్మద్ 47:15 "భయభక్తులు గలవారికి వాగ్దానం చేయబడిన స్వర్గ విశిష్టత ఇలా ఉంటుంది: దుర్వాసనకు (కాలుష్యానికి) తావులేని నీటి కాలువలు ఉన్నాయి. రుచిలో మార్పురాని పాల కాలువలు కూడా ఉన్నాయి. త్రాగే వారికి మృదు మధురంగా ఉండే మద్యం కాలువలు కూడా ఉన్నాయి మరియు అందులో శుద్ధమైన తేనె కాలువలు ఉంటాయి. ఇంకా వారికోసం అందులో అన్ని రకాల పండ్లు ఫలాలు కూడా ఉన్నాయి. అంతేకాదు, వారి ప్రభువు తరపునుంచి మన్నింపు కూడా ఉంది. ఏమిటి, ఈ అనుగ్రహాలను పొందినవాడు ఎల్లకాలం అగ్నిలో మాడుతూ ఉండేవాని మాదిరిగా, పేగులను సయితం ముక్కలు ముక్కలుగా చేసి వేసేటటువంటి సలసలా కాగే నీరు ఇవ్వబడే వారి మాదిరిగా కాగలడా?''

అర్-రహ్మాన్ 55:19-20 "రెండు సాగర జలాలు పరస్పరం కలసి ప్రవహించేలా వదలిపెట్టినవాడు ఆయనే.''

అయితే ఆ రెండింటి మధ్య ఒక అడ్డు తెర ఉంది. దాన్ని అవి దాటిపోవు.

అల్-ముల్క్ 67:2-5 "మీలో మంచి పనులు చేసేవారెవరో **పరీక్షించే నిమిత్తం ఆయన చావుబతుకులను సృజించాడు.** ఆయన శక్తిశాలి, క్షమాశీలి కూడాను."

ఆయన ఒకదానిపై ఒకటిగా సప్తాకాశాలను నిర్మించాడు. (ఓ చూచేవాడా!) నీవు కరుణామయుని సృష్టి ప్రక్రియలో ఎలాంటి అస్తవ్యస్తతను కానలేవు. కావాలంటే మరోసారి (దృష్టిని సారించి)చూడు. నీకేమైనా లోపం (బీటలు వారినట్టు) కనిపిస్తోందా?

మళ్ళి మళ్ళి దృష్టిని సారించు. నీ దృష్టి అలసిసొలసి, విఫలమై నీ వైపు తిరిగి వస్తుంది.

నిశ్చయంగా మేము (భూమికి) సమీపంలో ఉన్న ఆకాశాన్ని దీపాలతో (నక్షత్రాలతో)ముస్తాబు చేశాము. ఇంకా వాటిని (ఆ దీపాలను) షైతానులను తరిమికొట్టే సాధనాలుగా చేశాము. షైతానుల కొరకైతే మేము నరకాగ్నిని కూడా సిద్ధపరచి ఉంచాము.

అల్-ముల్క్ 67:15 "ధరిత్రిని మీకు లోబడి ఉండేలా చేసినవాడు ఆయనే. కాబట్టి మీరు దాని మార్గాలపై నడవండి. ఆయన సమకూర్చిన ఆహారాన్ని భుజించండి. కడకు మీరు సజీవులై నిలబడవలసింది ఆయన సన్నిధిలోనే."

అల్-ముల్క్ 67:19 "ఏమిటీ, వీరు తమపై రెక్కల్ని చాచుతూ, (ఒక్కోసారి) ముడుచుకుంటూ ఎగిరే పక్షుల్ని చూడటం లేదా? కరుణామయుడు

(అయిన అల్లాహ్) తప్ప వాటిని ఆ స్థితిలో ఎవరూ నిలిపి ఉంచటం లేదు. నిశ్చయంగా ప్రతి వస్తువు ఆయన దృష్టిలో ఉంది.''

అల్-ముల్క్ 67:23 "వారికి చెప్పు: మిమ్మల్ని పుట్టించిన వాడు ఆయనే (అల్లాహ్ యే). మీ చెవులను, కళ్ళను, హృదయాలను చేసిన వాడూ ఆయనే. మీరు కృతజ్ఞతలు తెలిపేది మాత్రం చాలా తక్కువ.''

అల్-ముల్క్ 67:30 వారిని ఇలా అడుగు: ''సరే, మీరు త్రాగే ఈ నీరు గనక భూమిలో ఇంకిపోతే, మీ కొరకు నీటి ఊటను బయటికి తెచ్చేదెవరో (ఇప్పుడు) చెప్పండి!?''

చివరిగా....

సోదరా!

మీరు దీనిని చదివారని ఆశిస్తున్నాను...

ఖుర్ఆన్‌లోని వచనాలు మిమ్మల్ని చాలా చోట్ల ఆశ్చర్య పరచి ఉంటాయి, ఖుర్ఆన్‌లో ఇంత ఖచ్చితమైన సమాచారం ఉందని మీరు ఎప్పుడూ అలోచించలేదు, కదా...

మరింత చదవడానికి ఆసక్తి ఉందా? చింతించకండి...

ఖుర్ఆన్ యొక్క QR కోడ్ మీ కోసం వెనుక పేజీలో ఇవ్వబడింది. ఆరు భాషల్లో అందుబాటులో ఉన్న, మీకు ఇష్టమైన భాషను ఎంచుకొని పూర్తి ఖుర్ఆన్‌ను డౌన్‌లోడ్ చేసి చదవండి.

ఇది మిమ్మల్ని మరింత ఆకర్షిస్తుంది...

దేవుడు అందరికీ సన్మార్గం వైపునకు మార్గదర్శకం చేయుగాక!

రండి, పూర్తి విశ్వాన్ని సృష్టించిన ఆ ఒక్క దేవుడిని మాత్రమే ఆరాధించుదాం. మనము ఇహపర లోకాలలో విజయం సాధించగలము.

మీ జ్ఞానాన్ని మరింత మెరుగుపరచడానికి చివరి పేజీలో మేము QR కోడ్‌తో మరికొన్ని పుస్తకాలు మీ కొరకు అందుబాటులో ఉంచాము.

మీకు మేలు జరుగు గాక! ఇస్లాం లోకి స్వాగతం.







ఓ విశ్వసించిన ప్రజలారా!

మీరు కర్తవ్యపాలనగా అల్లాహ్ యందు భయభక్తులు కలిగి ఉండండి. మరియు మీరు అల్లాహ్ కు విధేయులుగా (ముస్లింలుగా) ఉన్న స్థితిలో తప్ప మరణించకండి.

(ఖుర్ఆన్ 3:102)








Quran
6 LANGUAGES
Scan here to read it


ఒక్క దేవుడా?
లేక
అనేక దేవుళ్లా?
చదవడానికి ఇక్కడ స్కాన్ చేయండి


ఈసా మరియు మరియమ్
(బాలపై శాంతి కలుగుగాక)
గురించి ఖుర్ఆన్‌లో చెప్పిన యథార్థాలు
చదవడానికి ఇక్కడ స్కాన్ చేయండి


What happens after Death?
2 stages of Life
(Life in buried place & Life after resurrection)
Hell? or Heaven?
Scan here to read it


Prophet Muhammad
The Last Messenger
Scan here to read it


Its for you!
Fellow Muslims!!
Scan here to read it


Are you also a seeker
of True God?
Scan here to read it


Truths told in Quran about
Jesus and Mary
(peace be upon them).
Scan here to read it


Does God exist?
Will He show up?
Scan here to read it